మహబూబ్‌నగర్ వార్త
నాగర్‌కర్నూల్ / వనపర్తి / జోగుళాంబ గద్వాల / నారాయణపేట

# రెండు బ్రిడ్జిలకు.. గ్రీన్ సిగ్నల్




- తప్పనున్న వాహనదారుల తిప్పలు
- తీరనున్న రైల్వే గేటు కష్టాలు
- ఫలించిన ఎంపీ అరుణమ్మ కృషి

**మహబూబ్‌నగర్ బ్యూరో, జనవరి 11, ప్రభాతవార్త :** మహబూబ్నగర్ పార్లమెంట్లో రెండు రైల్వే బ్రిడ్జిలకు కేంద్రం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. వాహనదారులు రైల్వే ట్రాక్ దాటేందుకు ఎదుర్కొనే ఇబ్బందులకు చెక్ పడనున్నది. దీంతో వాహనదారులు, ప్రజలు దశాబ్దాలుగా ఎదుర్కొంటున్న సమస్యకు పరిష్కారం లభించనున్నది. రైల్వే బ్రిడ్జిల్లాతో వాహనదారులు పట్టణవాసులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. మహబూబ్‌నగర్ పార్లమెంట్ పరిధిలోని రెండు రైల్వే బ్రిడ్జిలకు కేంద్ర ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. మహబూబ్ నగర్ పట్టణంలోని టీడీ గుట్టలో రోడ్డు ఓవర్ బ్రిడ్జి, దేవరకద్ర పట్టణం లో లిమిటెడ్ హైట్ సబ్ వేలను రైల్వే శాఖ మంజూరు చేసింది. దేవరకద్రకు మంజూరు చేసిన లిమిటెడ్ హైట్ సబ్ వేకు ఫిబ్రవరిలో, టీడీగుట్టలో మంజూరు అయిన ఆర్‌ఓబి లకు ఏప్రిల్ లో టెండర్లను అధికారులు ఆహ్వానించనున్నారు. ఇదిలా



ఉండగా తిమ్మసానిపల్లి, వీరన్న పేట, బోయపల్లి ఆర్‌ఓబి, మోతినగర్ ఫుట్ ఓవర్ బ్రిడ్జిలకుఫిజబులిటీ రిపోర్ట్ఇప్పటికే పూర్తి అయ్యింది. రిపోర్ట్‌ను రైల్వే బోర్డుకు అధికారులు పంపడం జరిగింది. అవి కూడా మార్చి, ఏప్రిల్‌లో మంజూరు కానున్నాయి. ఇవే కాకుండా శ్రీరామ్‌నగర్, కౌకుంట్ల, జడ్చర్ల లకు సంబంధించిన ఆర్‌ఓబి, ఆర్‌యుబిల గురించి గతంలో రైల్వేశాఖ మంత్రికి, రైల్వే జీఎంలకు మహబూబ్నగర్ ఎంపీడీకే అరుణ ఆధ్వర్యంలో పలుమార్లు వినతిపత్రాలు అందజేశారు. వాటికి కూడా త్వరలో మంజూరు వస్తుందని అధికారులు తెలిపారు. ఇది కాక ఇప్పటికే మంజూరు ఆయన రెండు బ్రిడ్జిలకు టెండర్లను త్వరలో ఆహ్వానించ నునట్లు అధికారులు చెబుతున్నారు. కాబట్టి.. ఎక్కడెక్కడభూ సేకరణ అవసరం ఉంటుంది అనే వివరాలు రైల్వే అధికారులు పంపుతామని తెలిపారు. టిడిగుట్ట, దేవరకద్ర రైల్వే బ్రిడ్జిలు మంజూరు కావడంతో వాహన దారులు స్థానిక ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. దశాబ్దాలుగా తీవ్ర సమస్యలు ఎదు ర్కొంటున్న గతంలో ఎవరూ పట్టించుకోలేదనిఆవేదన వ్యక్తంచేశారు. బ్రిడ్జిల మంజూరులో కీలకపాత్ర పోషించిన మహబూబ్నగర్ పార్లమెంట్ సభ్యురాలు ఎంపీడీకే అరుణకు కృతజ్ఞతలు చెబుతున్నారు.

## టెండర్లు పూర్తయిన వెంటనే పనులు



మహబూబ్నగర్ పార్లమెంట్ పరిధిలోని రైల్వే ఓవర్ బ్రిడ్జిలు, రైల్వే అండర్ బ్రిడ్జిలు, అండర్ పాసులు, ఇతరత్రా సమస్యలకు సంబంధించి కేంద్ర రైల్వేశాఖ మంత్రికి సంబంధిత అధికారులకు సమస్యలు వివరించాం. పలుమార్లు వినతి పత్రాలు కూడా అందజేశాం. దేవరకద్ర, టీడీగుట్ట రెండు బ్రిడ్జి లకు టెండర్లు పూర్తి అయిన వెంటనే పనులు ప్రారంభం అవుతాయి. జిల్లా అధికారులు భూసేకరణ త్వరితగతిన పూర్తి చేస్తే.. పనులు త్వరగా పూర్తి అవుతాయి. దేవరకద్ర, మహబూబ్ నగర్ పట్టణ ప్రాంతాల ప్రజలకు ఇకమీదట ట్రాఫిక్ ఇబ్బందులు తప్పుతాయి.

— మహబూబ్‌నగర్ ఎంపీ, బిజెపి జాతీయ ఉపాధ్యక్షురాలు డీకే అరుణ

# రెండేళ్లలో రూ.2 వేల కోట్లతో అభివృద్ధి

- మహబూబ్‌నగర్‌కు స్వర్ణయుగం
- మున్సిపల్ ఎన్నికల్లో 50 డివిజన్లకు పైగా స్థానాలు గెలుస్తాం
- మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి




మాట్లాడుతున్న ఎమ్మెల్యే శ్రీనివాస్ రెడ్డి

**మహబూబ్‌నగర్ బ్యూరో, జనవరి 11 ప్రభాతవార్త:** మహబూబ్‌నగర్ పట్టణానికి స్వర్ణయుగానికి నాంది పడిందని మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. మహబూబ్‌నగర్ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, ముడా ఛైర్మన్ లక్ష్మణ్ యాదవ్ అధ్యక్షతన డీసీసీ కార్యాలయంలో మున్సిపల్ కార్పొరేషన్ ఆశావహులతో ఏర్పాటు చేసిన సమావేశానికి ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సారథ్యంలో కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు పార్టీలకు అతీతంగా ప్రజలందరికీ అందుతున్నాయని, అందుకే పంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి అద్భుతమైన ఫలితాలు వచ్చాయని తెలిపారు. గత రెండు సంవత్సరాల కాలంలో మహబూబ్‌నగర్ పట్టణంలో రూ.2000 కోట్లకు పైగా అభివృద్ధి పనులు చేపట్టామని పేర్కొన్నారు. గత పదేళ్లలో మహబూబ్‌నగర్‌ను మున్సిపల్ కార్పొరేషన్‌గా మార్చే అవకాశం ఉన్నప్పటికీ, కొందరి అధికార దాహం కారణంగా పట్టణ అభివృద్ధి నిర్లక్ష్యం చేయబడిందని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ముఖ్యమంత్రిని ఒప్పించి మహబూబ్‌నగర్‌ను మున్సిపల్ కార్పొరేషన్‌గా మంజూరు చేయించుకున్నామని స్పష్టం చేశారు. ప్రజల ఆశీర్వాదం, ప్రభుత్వ దృఢ సంకల్పంతో మహబూబ్‌నగర్ పట్టణానికి స్వర్ణయుగం ప్రారంభమైందని చెప్పారు. గత రెండు సంవత్సరాలుగా రూ.100 కోట్లతో పాలమూరు యూనివర్సిటీ అభివృద్ధిపనులు, రూ.603కోట్లతో అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ వ్యవస్థ, రూ.20 కోట్లతో ఎంవీఎస్ డిగ్రీ కళాశాల నిర్మాణం, రూ.220 కోట్లతో పట్టణానికి శాశ్వతవాటర్ సప్లై పరిష్కారం, రూ.400 కోట్లతో ఐఐఐటీ కళాశాల నిర్మాణం చేపట్టామని వివరించారు. అలాగే రూ.100 కోట్లతో పట్టణంలో సీసీ రోడ్లు, డ్రైనేజీ పనులు, రూ.17 కోట్లతో ఫూలే-అంబేద్కర్ విజ్ఞాన కేంద్రం ఏర్పాటు, రూ.40 కోట్లతో ప్రభుత్వ జూనియర్ కళాశాలలుమరియు హాస్టల్స్ అభివృద్ధి, రూ.200 కోట్లతో సమీకృత పాఠశాలల ఏర్పాటు, రూ.300 కోట్లతో బైపాస్ రోడ్ నిర్మాణానికి నిధులు మంజూరు చేయించుకున్నామని తెలిపారు. మైనారిటీ సోదరులు ఎన్నో సంవత్సరాలుగా కోరుకుంటున్న భవనాల నిర్మాణానికి కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఏడాదిలోపే ముఖ్యమంత్రి గారు రూ.45 కోట్లను మంజూరు చేశారని గుర్తు చేశారు. ఈ అభివృద్ధి పనులన్నీ ప్రజల దీర్ఘకాల అవసరాలను దృష్టిలో పెట్టుకుని చేపట్టినవని, విద్య, మౌలిక సదుపాయాలు, నీరు, రహదారుల రంగాల్లో మహబూబ్‌నగర్ పట్టణాన్ని ఆధునిక నగరంగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా పనిచేస్తున్నామని అన్నారు. రానున్న మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో 50 డివిజన్లకు మించిన స్థానాల్లో కాంగ్రెస్ పార్టీని గెలిపిస్తామని ముఖ్యమంత్రికి మాట ఇచ్చామని తెలిపారు. అందుకే టికెట్ ఎవరికి కేటాయించినా నాయకులు, కార్యకర్తలు అందరూ ఐక్యంగా టికెట్ పొందిన అభ్యర్థి గెలుపు కోసం పని చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ప్రజల సంపూర్ణ ఆశీర్వాదంతో అభివృద్ధి ప్రయాణం ఎప్పటికీ ఆగదని, మహబూబ్‌నగర్ పట్టణాన్ని రాష్ట్రంలోనే ఆదర్శ నగరంగా -మిగతా3లో..

# మనం చేసిన అభివృద్ధియే మనకు శ్రీరామ రక్షా

- కార్యకర్తల ఏకాభిప్రాయంతోనే అభ్యర్థుల ఎంపిక
- నిత్యం ప్రజాసేవలో ఉన్నవాళ్లకు ప్రాముఖ్యత
- మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి, మాజీ ఎంపీ రావుల చంద్రశేఖర్ రెడ్డి






కార్యకర్తల సమావేశంలో మాట్లాడుతున్న మాజీ ఎంపీ రావుల చంద్రశేఖర్‌రెడ్డి, మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి

**వనపర్తి, జనవరి 11 ప్రభాతవార్త:** మున్సిపల్ ఎన్నికల సన్నాహక సమావేశం ఆదివారం జిల్లా పార్టీ కార్యాలయంలో పట్టణ అధ్యక్షులు పలుస రమేష్ గౌడ్ అధ్యక్షతన జరిగింది. ముఖ్య అతిథులుగా మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి, మాజీ ఎంపీ రావుల చంద్రశేఖర్ రెడ్డి, జిల్లా అధ్యక్షులు గట్టు యాదవ్, అధికార ప్రతినిధి వాకిటి శ్రీధర్, జిల్లా మీడియా కన్వీనర్ నందిమల్ల అశోక్ తో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ పట్టణములో టిఆర్ఎస్ చేసిన అభివృద్ధి మనల్ని గెలిపిస్తుందని అన్నారు. నాయకులు మనం చేపట్టిన రోడ్ల విస్తరణ, పార్కుల సుందరీకరణ, చెరువుల వద్ద ఏర్పాటు చేసుకున్న ట్యాంక్ బండ్లు, జిల్లా కలెక్టరేట్, మాత శిశు సంక్షేమ కేంద్రం, సుందరమైన అంతర్గత సిసి రోడ్లు, నిత్యం మంచినీటి సరఫరా, టౌన్ హాల్, సమీకృత మార్కెట్ తదితర పనులు ప్రజలకు వివరించి ఓట్లు అభ్యర్థించాలని పిలుపునిచ్చారు. రెండేండ్లలో పాలన విధ్వంసాన్ని ప్రజలకు వివరించాలని అన్నారు. మళ్ళీ మనకు అవకాశం ఇస్తే పెండింగ్లో ఉన్న అభివృద్ధి పనులు పూర్తి చేస్తామని హామీ ఇవ్వాలని అన్నారు. ఆశావాహులు ఎందరున్నా కార్యకర్తల ఏకాభిప్రాయంతోనే అభ్యర్థుల ఎంపిక ఉంటుంది అని ఐకమత్యంతో పని చేసి మున్సిపల్ ఎన్నికలో గులాబీ జెండా ఎగురవేసి పార్టీ ప్రతిష్ఠ పెంచాలని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారంటీలు, 420 హామీల గూర్చి నిలదీయండి, నిరంజన్ రెడ్డి హయాములో అభివృద్ధి పరుగులెట్టింది, సేవాభావం కలిగిన వాళ్లను అభ్యర్థులుగా అవకాశం ఇద్దాం, పార్టీ గెలుపు కోసం శ్రమించే నాయకులను పార్టీ గుర్తిస్తుంది, రావుల చంద్రశేఖర్ రెడ్డి మాజీ ఎం.పి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, మున్సిపల్ ఎన్నికలు ప్రతిష్టాత్మకంగా తీసుకొని అభ్యర్థులను గెలిపించాలని రావుల చంద్రశేఖరరెడ్డి పిలుపునిచ్చారు. పాలనలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని ఆరు గ్యారంటీలు, 420హామీలు అమలు చేయకుండా ప్రజలను మభ్యపెడుతుందని అన్నారు. నిరంజన్ రెడ్డి హయాంలో పట్టణాభివృద్ధి పరుగులు పెట్టిందని మన అభివృద్ధి మనల్ని గెలిపిస్తుందని ధీమా వ్యక్తం చేశారు. ప్రజలలో మంచిపేరు, సేవాభావం కలిగిన అభ్యర్థులను నిర్ణయిద్దామని అన్నారు. అవకాశం రాని నాయకులకు భవిష్యత్తులో పార్టీ గుర్తించి పదవులు ఇస్తుందని ఎవ్వరూ కూడా నిరాశ చెందవద్దని విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో కురుమూర్తి యాదవ్, గంధం బాలపీరు, నందిమల్ల అశోక్, జిల్లా మీడియా కన్వీనర్, మాజీ ప్రజాప్రతినిధులు, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## పారిశుద్ధ్య కార్మికులకు
# చల్లని 'చలి' కష్టాలు




వేకువ జామునే రోడ్లపై పారిశుద్ధ్య పనులు చేస్తున్న కార్మికులు

**దేవరకద్ర, జనవరి 11 ప్రభాతవార్త:** గతంలో ఎన్నడూ లేని విధంగా మహబూబ్‌నగర్ జిల్లా కౌకుంట్ల మండలంలో చలి తీవ్రత ఈ ఏటా ఎక్కువైంది. ఉదయం 6:00 గంటల నుండే పారిశుద్ధ్య కార్మికుల చలి కష్టాలు అంతా ఇంతా కావు.. ఉదయం 6 గంటల నుండే కౌకుంట్లలో రోజువారి రోడ్లపై చెత్తా చెదారాన్ని శుభ్రం చేస్తారు. చలి తీవ్రత కారణంగా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న పారిశుద్ధ్య కార్మికులకు ప్రభుత్వం నుండి కనీసం స్వెటర్లు కూడా ఇవ్వకపోవడంతో వారి కష్టాలు అంతా ఇంతా కావు... గత రెండు మూడు రోజుల నుండి చలి తీవ్రత మరింత ఎక్కువ కావడంతో కౌకుంట్ల మండలంతో పాటు వివిధ గ్రామాలలో పారిశుద్ధ్య కార్మికులు చలి కష్టాలు వర్ణణాతీతం. ఇప్పటికైనా ప్రభుత్వం వారి కష్టాలను గుర్తించి వెంటనే చలిని తట్టుకునే విధంగా స్వెటర్లను పంపిణీ చేయాలని పారిశుద్ధ్య కార్మికులు కోరుతున్నారు.

చంపేస్తున్న చలి... కౌకుంట్ల మండలంలోని వివిధ గ్రామాలలో చలి చంపేస్తుంది. కౌకుంట్ల మండలంలో పనిచేసే పారిశుద్ధ్య కార్మికులు చలిలో పనులు చేస్తుండడంతో చలికి గజగజ వణుకుతున్నారు. చలి నుండి ఉపశమనం కోసం ధరించే స్వెటర్లు లేకున్నా... ఆరోగ్యాన్ని కూడా లెక్కచేయకుండా ఉదయం 6 గంటల నుండి విధులకు బయలుదేరుతున్నారు. ప్రతి రోజుకౌకుంట్ల కాలనీలన్ని శుభ్రం చేస్తుంటారు. చలి నుండి రక్షణకు పొందేందుకు పారిశుద్ధ్య కార్మికులకు స్వెటర్లు కానీ, సామాగ్రి కానీ సమకూర్చలేదు. ఇకనైనా ప్రభుత్వం పారిశుద్ధ్య కార్మికుల ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టి పెట్టాలని పలువురు కోరుతున్నారు.

## కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించాలి

- బీజేపీ రాష్ట్ర కార్యదర్శి పోతుగంటి భరత్ ప్రసాద్

**వనపర్తి, జనవరి 11 ప్రభాతవార్త :** వనపర్తి జిల్లా కేంద్రంలోని సరస్వతి శిశు మందిర్ స్కూల్ ప్రాంగణంలో భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన వనపర్తి జిల్లా స్థాయి బూత్ నిర్మాణ అభియాన్ జిల్లా కార్యశాల కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి బీజేపీ రాష్ట్ర కార్యదర్శి పోతుగంటి భరత్ ప్రసాద్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. అయన మాట్లాడుతూ బూత్ అనేది భారతీయ జనతా పార్టీకి మూల బలమని, బూత్ స్థాయిలో పార్టీని బలోపేతం చేస్తేనే ఎన్నికల్లో ఘన విజయం సాధ్యమవుతుందని అన్నారు. ప్రతి కార్యకర్త తనకు కేటాయించిన బూత్‌లో ఓటర్లతో నిరంతరం సంబంధం కలిగి -మిగతా4లో..




బూతు స్థాయి సమావేశంలో మాట్లాడుతున్న పోతుగంటి భరత్ ప్రసాద్


# పట్టణాభివృద్ధికి రూ. 897 కోట్లు

- వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి
- రూ.60 లక్షలతో చేపట్టిన వీధి దీపాల ఏర్పాటు కార్యక్రమాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే

**వనపర్తి ప్రతినిధి, జనవరి 11 ప్రభాతవార్త:** కేవలం రెండు సంవత్సరాలలోనే వనపర్తిపట్టణ అభివృద్ధికై రాష్ట్రంలో రేవంత్ సర్కార్ రూ. 807 కోట్లు మంజూరు చేసినట్లు వనపర్తి శాసన సభ్యులు తూడి మేఘారెడ్డి పేర్కొన్నారు. ఇటీవల పట్టణ అభివృద్ధి కోసం ప్రత్యేక అభివృద్ధి నిధుల నుంచి రెండు కోట్ల50 లక్షల రూపాయలు మంజూరయ్యాయని ఇందుకు సంబంధించి పట్టణంలో అధునాతన వీధి దీపాల ఏర్పాటుకు సంబంధించి రూ.60లక్షలు ఖర్చు చేస్తున్నట్లు ఆయన తెలిపారు. ఆదివారం వీధి దీపాలు ఏర్పాటు కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. దినదిన అభివృద్ధి చెందుతున్న వనపర్తి పట్టణాన్ని రాష్ట్రంలోనే గుర్తింపు పొందేలా చేయడమే తన లక్ష్యంగా పని చేస్తున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. కార్యక్రమంలో డిఈ లక్ష్మీనారాయణ, మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు, ఏఈ భాస్కర్, మున్సిపాలిటీ మాజీ కౌన్సిలర్లు, మార్కెట్ యార్డ్ డైరెక్టర్లు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.



వీధిదీపాల ఏర్పాటు కార్యక్రమాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే



గ్రామ ప్రజలతో ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి

### పార్టీలకతీతంగా పనిచేద్దాం : ఉదయపు నడకలో ఎమ్మెల్యే మేఘారెడ్డి

గ్రామాల్లో ప్రతి ఒక్కరు పార్టీలకతీతంగా పనిచేస్తే గ్రామం త్వరితగతిన సర్వతోముఖాభివృద్ధి సాధిస్తుందని ఇటీవల గ్రామాలలో గెలుపొందిన సర్పంచులు, వార్డు సభ్యులందరూ ఓటు వేసిన వేయకపోయినా గ్రామస్తులందరూ మనవారేనని ప్రతి ఒక్కరికి అందుబాటులో ఉంటూ గ్రామాభివృద్ధికి తోడ్పడాలని వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి పేర్కొన్నారు. పల్లెబాట కార్యక్రమంలో భాగంగా ఆదివారం గోపాల్‌పేట మండలం మున్ననూరు గ్రామంలో నిర్వహించిన ఉదయపు నడకలో ఆయన అన్ని శాఖల అధికారులతో కలిసి గ్రామంలో పర్యటించి గ్రామ సమస్యలను తెలుసుకుంటూ గ్రామంలోని వీధుల గుండా గ్రామ ప్రజలతో మాట్లాడారు. కార్యక్రమంలో మున్ననూర్ గ్రామ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు, గ్రామ సర్పంచ్ మమత, జిల్లా మహిళా సమాఖ్య అధ్యక్షురాలు స్వరూప, గోపాల్‌పేట ఉమ్మడి మండల కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జి సత్య శీలా రెడ్డి, మండల మత్స్య సహకార సంఘం అధ్యక్షులు సత్యం, గ్రామ అధ్యక్షుడు ధీర మల్లు, యూత్ అధ్యక్షులు శశికుమార్, గ్రామ పెద్దలు గ్రామస్తులు, గ్రామ మహిళలు యువకులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## జూనియర్ డాక్టర్ ఆత్మహత్యకు కారణమైన..
# నిందితుడిని కఠినంగా శిక్షించాలి

**ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ డిమాండ్**

**అలంపూర్ జనవరి 11, ప్రభాతవార్త:** దళిత నిరుపేద కుటుంబానికి చెందిన లావణ్య తొలి ప్రయత్నం లోనే నీట్ లో ఉత్తమ ర్యాంకును సాధించి సిద్దిపేట మెడికల్ కాలేజీలో ఎంబీబీఎస్‌లో చేరి నాలుగున్నర ఏళ్లు పూర్తిచేసి అక్కడే హౌస్ సర్జన్‌గా ఇంటర్న్‌షిప్ చేస్తున్న దళిత అమ్మాయి లావణ్యను అక్కడే సీనియర్ రెసిడెంట్ గా విధులు నిర్వహిస్తున్న ప్రణయ్ తేజ్ మోసపూరితమైన ప్రేమ పేరుతో వంచించి కులం సాకుతో తను ఆత్మహత్య చేసుకునేలా చేసిన నిందితుడిని కఠినంగా శిక్షించాలని ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ మేరకు ఆదివారం గద్వాల జిల్లా మానవపాడు మండలం జల్లాపురం గ్రామానికి చేరుకొని బాధిత కుటుంబాన్ని ఆయన పరామర్శించారు. డాక్టర్ లావణ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.




లావణ్య చిత్రపటానికి పూలమాలు వేసి నివాళులర్పిస్తున్న ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ

ఈసందర్భంగా ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ... దళిత బిడ్డ ఆత్మహత్య చేసుకుని వారం రోజులు అవుతున్న నేటి వరకు అధికార పాలకులు, స్థానిక ఎమ్మెల్యే విజయుడు స్పందించకపోవడం -మిగతా4లో..

# నేడు పాలమూరుకు కేటీఆర్

- సర్పంచ్, ఉప సర్పంచ్‌లకు సన్మాన కార్యక్రమం
- ఎంబీసీ గ్రౌండ్ వద్ద సభ ఏర్పాట్లు పరిశీలించిన మాజీ మంత్రులు లక్ష్మారెడ్డి, శ్రీనివాస్ గౌడ్



ఏర్పాట్లను పరిశీలిస్తున్న మాజీ మంత్రులు లక్ష్మారెడ్డి, శ్రీనివాస్ గౌడ్

**మహబూబ్‌నగర్ బ్యూరో, జనవరి 11 ప్రభాతవార్త:** మహబూబ్‌నగర్ కు బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సోమవారం రానున్నారు. మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలో నేడు బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పర్యటన నేపథ్యంలో సభ ఏర్పాట్లను మాజీ మంత్రులు శ్రీనివాస్‌గౌడ్, లక్ష్మారెడ్డి పరిశీలించారు. సోమవారం ఉదయం ఏనుగొండ నుంచి ఎంబీసీ గ్రౌండ్ వరకు బైక్ ర్యాలీ ఉంటుందని అన్నారు. అనంతరం మైదానంలో నిర్వహించే సభలో కేటీఆర్‌పాల్గొని సర్పంచ్, ఉపసర్పంచ్, వార్డు సభ్యులను సన్మానిస్తారని చెప్పారు. భారత రాష్ట్ర సమితి శ్రేణులు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని కోరారు. కేటీఆర్ మహబూబ్‌నగర్‌కు రానున్న నేపథ్యంలో పట్టణం అంతా ఫ్లెక్సీలతో గులాబీ మయంగా మారింది. పార్టీ జిల్లా కార్యవర్గం, నాయకులు, శ్రేణులు పెద్దఎత్తున ఏర్పాట్లు చేశారు. జడ్పీ మాజీ వైస్ చైర్మన్ యాదయ్య, గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ రాజేశ్వర్ గౌడ్, మున్సిపల్ మాజీ చైర్మన్ నర్సింహులు, పార్టీ పట్టణ అధ్యక్షుడు శివరాజ్ పాల్గొన్నారు.

# పత్రికా రంగంలో వార్త సంచలనం

- మహబూబ్‌నగర్ ఎంపీ డీకే అరుణ
- వార్త దినపత్రిక నూతన క్యాలెండర్ ఆవిష్కరణ

**మహబూబ్‌నగర్, జనవరి 11 ప్రభాతవార్త:** పత్రికా రంగాలలో వార్తా తెలుగు జాతీయ దినపత్రిక ఒక సంచలనం సృష్టించిందని, ఆరంభంలోనే అత్యంత జనాదరణ పొందిందని మహబూబ్‌పగర్ పార్లమెంటు సభ్యురాలు, బిజెపి జాతీయ ఉపాధ్యక్షురాలు డీకే అరుణఅన్నారు. మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని ఎంపీ అరుణమ్మ నివాసం వద్ద వార్త క్యాలెండర్‌ను ఆమె ఆవిష్కరించారు. పత్రికలు ప్రజలకు, ప్రభుత్వాలకు మధ్య వారధులుగా ఉంటూ నిజాన్ని నిర్భయంగా రాయాలని సూచించారు. ఈ సందర్భంగా పత్రికా యాజమాన్యానికి, జర్నలిస్టులకు ఆమె అభినందనలు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో బిజెపి జాతీయ కార్యవర్గ సభ్యురాలు పద్మజా రెడ్డి, నాయకులు కిరణ్ కుమార్ రెడ్డి, నవీన్ రెడ్డి పాల్గొన్నారు.



వార్త క్యాలెండర్ ను ఆవిష్కరిస్తున్న ఎంపీ డికె అరుణ

## వివేకానంద సేవాసమితి ఆధ్వర్యంలో మహిళలకు ముగ్గుల పోటీలు



ముగ్గుల పోటీలలో గెలుపొందిన వారికి బహుమతులు ప్రదానం చేస్తున్న దృశ్యం

**ఆత్మకూర్ జనవరి 11, ప్రభాతవార్త:** మున్సిపల్ కేంద్రమైన ఆత్మకూరు పట్టణంలో ఆదివారం రోజు స్వామి వివేకానంద164వ జయంతిని పురస్కరించుకొని వివేకానందసేవాసమితి ఆధ్వర్యంలో మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహించారు. ప్రభుత్వ కళాశాల ఆవరణలో ఏర్పాటు చేసినటు వంటి ముగ్గుల పోటీలలో పట్టణానికి దినమహిళలు పెద్ద ఎత్తునపాల్గొన్నారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ స్వామి వివేకానంద జీవిత ఆశయాలను నెరవేర్చేందుకు యువతీ యువకులు అంకనబద్ధలై పనిచేయాలనిసేవాదని కొనసాగిస్తూ సామాజిక సేవా కార్యక్రమాలలో పాలుపంచుకోవాలని విజ్ఞప్తి చేశారు. ముగ్గుల పోటీలలో గెలుపొందిన వారికి ప్రథమ బహుమతి మాధవి ద్వితీయ బహుమతి లాస్య తృతీయ బహుమతి భార్గవి తదితరులకు ముగ్గుల పోటీ నిర్వహకులు డీకే విశ్వప్రకాష్‌బహుమతులు ప్రధానంచేశారు. ఈ కార్యక్రమంలో స్వామి వివేకా నంద సేవాసమితి సభ్యులు బాలు సంతోష్ తదితరులతో పాటుగా పలువురు పట్టణ ప్రముఖులు పాల్గొన్నారు.

## ఘనంగా వడ్డే ఓబన్న జయంతి



వడ్డే ఓబన్న చిత్రపటానికి పూలమాలు వేసి నివాళులర్పిస్తున్న అఖిలపక్ష నాయకులు

**ఆత్మకూర్ జనవరి 11, ప్రభాతవార్త:** మున్సిపల్ కేంద్రమైన ఆత్మకూరు పట్టణంలో ఆదివారం రోజు సామాజిక తత్వవేత్త వడ్డే ఓపన్న జయంతి వేడుకలను వడ్డెర సంఘం ఆధ్వర్యంలో ఘనంగా జరుపుకున్నారు. పట్టణంలోని గాంధీ చౌరస్తాలో ఏర్పాటుచేసిన వడ్డే ఓపన్న జయంతి కార్యక్రమంలో త్రిపటానికి పూలమాలలు వేసి పలువురు ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆత్మకూరు మార్కెట్ కమిటీ చైర్మన్ అహ్మతుల్లా ఆత్మకూరు మాజీ మున్సిపల్ చైర్పర్సన్ గాయత్రి రవికుమార్‌యాదవ్ తదితరులు పాల్గొని వడ్డేఓబన్న ఆశయాలను కొనసాగించేందుకు వడ్డెర సంఘంనాయకులు చేస్తున్న కృషిని విశేషంగా కొనియాడారు. రాష్ట్ర ప్రభుత్వం వడ్డెరలకు కల్పిస్తున్న సంక్షేమ పథకాలను ప్రతి ఒక్కరికి అందించే విధంగా చర్యలు తీసుకోవాలని వారు అధికారులకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో పక్ష పార్టీలకు చెందిన నాయకులు వడ్డెర సంఘం నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## సంక్రాంతి ముగ్గుల్లో సాంప్రదాయం

- కౌన్సిలర్ కోట్ల ప్రశాంత్ రెడ్డి



బహుమతులు అందజేస్తున్న కౌన్సిలర్ ప్రశాంత్ రెడ్డి

**జడ్చర్ల, జనవరి 11 ప్రభాతవార్త:** సంక్రాంతి ముగ్గులు మన తెలుగు సాంప్రదాయాలు, సంస్కృతిని ప్రతిబింబిస్తాయని కౌన్సిలర్ కోట్ల ప్రశాంత్ రెడ్డి అన్నారు. సంక్రాంతి పండుగ ఉత్సవాలలో భాగంగా జడ్చర్ల మునిసిపల్ పరిధిలోని తాలుకా క్లబ్‌లో విద్యానగర్ కాలనీ ఆధ్వర్యంలో ఆదివారం ముగ్గులపోటీలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో న్యాయనిర్ణేతలు ఎంఈవో మంజుల దేవి, శిశుమందిర్ పాఠశాల అధ్యక్షురాలు పద్మలీల, డాక్టర్ మణిప్రియల బృందంతో కలిసి ముగ్గుల పోటీల్లో విజేతలైన వారికి మొదటి, రెండవ, మూడవ బహుమతులను ప్రకటించి బహుమతులు అందజేశారు. అలాగే పోటీల్లో పాల్గొన్న ప్రతి ఒక్కరికీ కన్సొలేషన్ బహుమతులు అందించి ప్రోత్సహించారు. ఈ సందర్భంగా సంక్రాంతి సందర్భంగా సుమారు పదిహేను రోజుల పాటు ఇళ్ల ముందు రంగురంగుల ముగ్గులు వేస్తూ తమ ఆనందం, సంతోషం, భావోద్వేగాలను వ్యక్తపరచడం మన పూర్వీకుల నుంచి వచ్చిన గొప్ప సంప్రదాయమని పేర్కొన్నారు. ఇటువంటి కార్యక్రమాల ద్వారా మన సంస్కృతి, సంప్రదాయాలు భవిష్యత్ తరాలకు చేరుతాయని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షులు నరసింహారావు, కాలనీవాసులు శంకర్,సాయన్న, కిట్టు, నారాయణగౌడు,జానకి రాములుగౌడ్, పి.సత్యనారాయణ, మురళి, శ్రీనివాస్ యాదవ్, సురేందర్ గౌడ్, కిరణ్ సంతోష్ నాయక్, పద్మ, పారిజాత, లక్ష్మి, అలివేలమ్మ, కాలనీవాసులు పాల్గొన్నారు.

## తమిళనాడుకు పియు హాకీ జట్టు



తమిళనాడు బయలుదేరిన హాకీ జట్టు

**మహబూబ్‌నగర్, జనవరి11 ప్రభాతవార్త:** అసోసియేషన్ ఆఫ్ ఇండియన్ యూనివర్సిటీస్ నిర్వహించే సౌత్ జోన్, ఆల్ ఇండియా ఇంటర్ యూనివర్సిటీ టోర్నమెంట్లో పాల్గొనేందుకు పాలమూరు యూనివర్సిటీ సత్యభామ ఇన్స్టిట్యూట్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ డీమ్డ్ టు బి యూనివర్సిటీ చెన్నయ్, తమిళనాడు లో ఈనెల 13 నుంచి 19 వరకు జరిగే హాకీ సౌత్ ఇంటర్ యూనివర్సిటీ టోర్నమెంట్లో పాల్గొనేందుకు పాలమూరు యూనివర్సిటీ హాకీ పురుషుల క్రీడాకారులు బయలుదేరారు. ఈ సందర్భంగా పాలమూరు యూనివర్సిటీ ఉపకులపతి ప్రొ॥ జిఎన్ శ్రీనివాస్ ఎంపికైన హాకీ క్రీడాకారులను ప్రత్యేకంగా అభినందించి వారికి ట్రాక్ షూట్ , టీం యూనిఫాంలో అందజేసి క్రీడల్లోమంచి నైపుణ్యాలు సాధించి హాకీ జట్టు పాలమూరు యూనివర్సిటీకి ఒక గుర్తింపు తీసుకురావాలని పేర్కొన్నారు. పాలమూరు యూనివర్సిటీ రిజిస్టర్ ప్రొ॥ పూస రమేష్ బాబు మాట్లాడుతూ క్రీడాకారులకు అవసరమైన క్రీడా సదుపాయాలను కల్పిస్తామని అదేవిధంగా క్రీడాకారులు కూడా మంచి ప్రతిభతో విజయం సాధించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో అకాడమిక్ ఆడిట్ సెల్ డైరెక్టర్ డా. ఎన్.చంద్రకిరణ్ , యూనివర్సిటీ ఫిజికల్ డైరెక్టర్ డా. వై శ్రీనివాసులు, కోచ్ సాగర్ వనపర్తి అకాడమీలతో ఎంపికైన క్రీడాకారులు ఉన్నారు.

## ఉచిత వైద్య శిబిరం

**శ్రీరంగాపూర్, జనవరి 11 ప్రభాతవార్త :** శ్రీరంగాపురం మండల కేంద్రంలో ఆదివారం పెబ్బేరులో ఉన్న జనని హాస్పిటల్ వారు ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ శిబిరంలో స్త్రీలకు, గర్భిణీ స్త్రీలకు,చిన్న పిల్లలకు వైద్య పరీక్షలు నిర్వహించి మందులు ఇవ్వడం జరిగింది. ఈ శిబిరాన్ని శ్రీరంగాపూర్ మండల ప్రజలు అందరు సద్వినియోగం చేసుకొని సంతోషాన్ని వ్యక్తం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బందితోపాటు శ్రీరంగాపూర్ సర్పంచ్ మద్దిలేటి, మాజీ జడ్పిటిసి రాజేంద్రప్రసాద్ యాదవ్, షేర్ పల్లి సర్పంచ్ వెంకటయ్య యాదవ్, రాజశేఖర్, సురేష్, మధు తదితరులు పాల్గొన్నారు.



## అవోపా అభివృద్ధికి కృషి చేస్తాం

- ఫిబ్రవరి 1న ఆర్యవైశ్య వివాహ పరిచయ వేదిక
- ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ మంత్రివర్యులు టీజీ వెంకటేష్



వివాహ పరిచయ వేదిక కరపత్రాలు విడుదల చేస్తున్న దృశ్యం



**దేవరకద్ర, జనవరి 11 ప్రభాతవార్త:** అవోపా అభివృద్ధికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఉమ్మడి ఆంధ్ర రాష్ట్రం మాజీ మంత్రివర్యులు టీజీ వెంకటేష్ సూచించారు. ఆదివారం మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలోని శ్రీ వాసవి గార్డెన్లో ఆర్యవైశ్య వివాహ పరిచయ వేదిక కరపత్రం విడుదల కార్యక్రమానికి మాజీ మంత్రివర్యులు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. జిల్లాలోని ఆర్యవైశ్యులు, దేవరకద్ర మండల కేంద్రంలోని ఆర్యవైశ్యులు, భారీ ఎత్తున మాజీ మంత్రివర్యులకు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా మాజీ మంత్రివర్యులు మాట్లాడుతూ పాలమూరు జిల్లా అవోపా ఆధ్వర్యంలో ఆర్యవైశ్య వివాహ పరిచయ వేదిక కార్యక్రమాన్ని చేపట్టడం శుభ పరిణామం అన్నారు. రాష్ట్రంలో అవోపా ఆధ్వర్యంలో ఎన్నో సేవా కార్యక్రమాలను నిర్వహించి ప్రతి ఒక్కరికి అండగా నిలుస్తుందని పేర్కొన్నారు. సేవా కార్యక్రమాలను చేపడుతున్న అవోపా లో చేరెందుకు యువత ముందుకు రావాలని సూచించారు. ఈ వివాహ పరిచయ వేదికను ఫిబ్రవరి 1న జిల్లా కేంద్రంలోని వాసవి గార్డెన్లో నిర్వహిస్తున్నారని ఆసక్తి ఉన్న వధూవరులు ఆన్‌లైన్, ఆఫ్‌లైన్ దరఖాస్తు చేసుకోవాలని కోరారు. పరిచయ వేదికలో దరఖాస్తు చేసుకునే వారికి వధువుకు 18 ఏళ్ళు, సంవత్సరాలు వరుడుకు 21 ఏళ్ల నిండి ఉండాలని సూచించారు. వివాహ పరిచయ వేదికలో ఆన్లైన్లో దరఖాస్తు చేసుకునేందుకు డిఐఎస్‌టిఅవోపాఎంబిఎన్ఆర్.కాం వెబ్‌సైట్ ద్వారా తమ వివరాలను నమోదు చేసి రూ. 500 ఫీజును చెల్లించాలని సూచించారు. అనంతరం ఆర్యవైశ్యుల సమక్షంలో వివాహ పరిచయ వేదిక కరపత్రాన్ని విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అవోపా అధ్యక్షులు మలిపెద్ది శంకర్, జిల్లా అవోపా పాపి శెట్టి మురళీకృష్ణ, ప్రధాన కార్యదర్శి భాస్కర్, కోశాధికారి నర్సింలు, ఉపాధ్యక్షులు చెరుకుపల్లి రాజేశ్వర్, సంఘం సభ్యులు గూండా వెంకటేష్, చక్రధర్, గుప్త ప్రమోద్ కుమార్, తలకొండసూర్యనారాయణ, కన్నయ్య, మిర్యాల వేణు పాల్గొన్నారు.

## బీసీ జాబితాలో ఉన్న వడ్డెరలను ఎస్టీ జాబితాలో చేర్చాలి

- వడ్డెర సంఘం జిల్లా అధ్యక్షులు గండికోట రాజు



వడ్డే ఓబన్న చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న దృశ్యం

**వెల్దండ, జనవరి 11 ప్రభాతవార్త:** సమాజంలో వెనుక బాటుకు గురైన వడ్డెరలను బీసీ జాబితా నుండి ఎస్టీ జాబితాలో చేర్చాలని వడ్డెర సంఘం జిల్లా అధ్యక్షులు గండికోట రాజు పేర్కొన్నారు. వెల్దండ మండల కేంద్రంలోని హైదరాబాద్-శ్రీశైలం జాతీయ రహదారిపై గల అంబేద్కర్ విగ్రహం ముందు వడ్డెర కులస్తుల ఆరాధ్య దైవమైన వడ్డే ఓబన్న చిత్రపటానికి గండికోట రాజు పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వడ్డెర కార్పొరేషన్ ఏర్పాటు చేసి చైర్మన్‌ను నియమించాలని గత ప్రభుత్వాలు వడ్డెరలకు కేటాయించిన బండ క్వారీలపై పూర్తి హక్కు కల్పించాలి, వడ్డెర కార్మికులకు వృత్తిలో ప్రమాదవశాత్తు మరణిస్తే వారి కుటుంబానికి రూ.20 లక్షలు, గాయపడిన వారికి పది లక్షల ప్రమాద బీమా ప్రభుత్వం కల్పించాలన్నారు. యాదగిరిగుట్ట దేవాలయం నందు వడ్డెర సంఘ కమ్యూనిటీ భవనానికి రెండు ఎకరాల స్థలం కేటాయించాలని వీటితో పాటు మరెన్నో డిమాండ్స్ ఉన్నాయని ప్రభుత్వం అన్నింటిని నెరవేర్చాలని కోరారు. కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ నిరంజన్‌తో పాటు సంఘ నాయకులు మహిళలు ఉన్నారు.

## సామాజిక సేవలతో ఎంతో సంతృప్తి



అన్నప్రసాద కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న దృశ్యం

**కల్వకుర్తి, జనవరి 11 ప్రభాతవార్త:** సామాజిక సేవాకార్యక్రమాలు చేపట్టడంలో ఎంతో సంతృప్తి లభిస్తుందని ఆర్యవైశ్య మహాసభ జిల్లా అధ్యక్షులు బచ్చు రామకృష్ణ, వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ డిస్టిక్ వి 108 గవర్నర్ కలిమిచర్ల రమేష్, మార్కెట్ చైర్మన్ సంజీవ్ యాదవ్‌లు అన్నారు.ఆదివారం కల్వకుర్తి వ్యవసాయ మార్కెట్ యార్డులో లయన్స్ క్లబ్ ఆఫ్ కల్వకుర్తి, వాసవి క్లబ్ కల్వకుర్తి సంయుక్త ఆధ్వర్యంలో రైతులకు అన్నదానం చేశారు. వాసవి క్లబ్ గవర్నర్, లయన్స్ క్లబ్ కల్వకుర్తి చార్టర్ ప్రెసిడెంట్ కలిమిచర్ల రమేష్ కుమారుడు సాయి తేజస్ జ్ఞాపకార్థం సేవా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మార్కెట్ యార్డుకు వివిధ ప్రాంతాల నుండి వచ్చే రైతుల ఆకలి తీర్చాలనే సంకల్పంతో పాటు సామాజిక సేవలో భాగంగా అన్నదానం చేపట్టినట్టు తెలిపారు. మార్కెట్ యార్డ్‌కు వచ్చిన 400మంది రైతులకు భోజనం అందించారు. ఈ కార్యక్రమంలో క్లబ్ కల్వకుర్తి అధ్యక్షులు చిగుళ్ళపల్లి శ్రీధర్, బాదం హరీష్, వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ వైస్ ప్రెసిడెంట్ కల్వ హరికృష్ణ, చిదిరే శ్రీనివాస్, గుబ్బ కిషన్, దారముని గణేష్, గోవింద శ్రీనివాస్, అప్పాయిపల్లి శ్రీనివాస్, గుగ్గిళ్ళ శంకర్, పూరి రమేష్, బాదం రాఘవేందర్, పాలకూర్ల రవి గౌడ్, నీలా కోటేశ్వర్, పసుపుల రాఘవేందర్ ఉన్నారు.

## పేకాట, కోడిపందాలు వంటి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే చట్టపరంగా కఠిన చర్యలు

- సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయి
- మక్తల్ సీఐ రామ్ లాల్



మక్తల్ సీఐ రామ్‌లాల్

**మక్తల్ టౌన్,జనవరి 11 ప్రభాతవార్త :** మక్తల్ సర్కిల్ పరిధిలో పేకాట, కోడిపందాలు వంటి అసాంఘిక కార్యకలాపాలను పూర్తిగా నియంత్రించేందుకు పోలీస్ శాఖ కఠిన చర్యలు చేపడుతున్నట్లు మక్తల్ సీఐ రామ్‌లాల్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ తరహా అక్రమ కార్యకలాపాలు శాంతిభద్రతలకు భంగం కలిగించడమే కాకుండా యువతను తప్పుదోవ పట్టించే ప్రమాదం ఉందని అన్నారు. అసాంఘిక కార్యకలాపాల నిర్మూలనకు మక్తల్,ఉట్కూరు, మాగనూరు,కృష్ణ సర్కిల్ వ్యాప్తంగా ప్రత్యేక నిఘాను ఏర్పాటు చేయడం జరిగిందని, అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలో నిరంతర వాహన తనిఖీలు, రాత్రి- పగలు గస్తీ ముమ్మరం చేసినట్లు తెలిపారు. పేకాట, కోడిపందాలు నిర్వహించే వారిపై చట్ట ప్రకారం కేసులు నమోదు చేసి, కఠిన చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఇప్పటికే సంబంధిత అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేసినట్లు వెల్లడించారు. అలాగే ఇటువంటి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడుతున్న వారి గురించి సమాచారం తెలిసిన వెంటనే స్థానిక పోలీస్ స్టేషన్‌లో గానీ లేదా డయల్-100 ద్వారా గానీ పోలీసులకు తెలియజేయాలని ఆయన ప్రజలను కోరారు. ప్రజలు అందించే సమాచారం ఆధారంగా తక్షణమే చర్యలు చేపడతామని, సమాచారం ఇచ్చిన వారి పేర్లు, వివరాలు పూర్తిగా గోప్యంగా ఉంచబడతాయని ఆయన హామీ ఇచ్చారు.శాంతి భద్రతల పరిరక్షణకు ప్రజల సహకారం ఎంతో కీలకమని, చట్ట విరుద్ధ కార్యకలాపాలపై ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని సీఐ సూచించారు.

## డివైఎఫ్ఐ, ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో క్రికెట్ టోర్నమెంట్



క్రీడాకారులతో ఎస్సై రాజు

**దామరగిద్ద, జనవరి 11 ప్రభాతవార్త:** మండల పరిధిలోని మల్రెడ్డి పల్లి గ్రామంలో డివైఎఫ్, ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన క్రికెట్ టోర్నమెంట్ ను దామరగిద్ద ఎస్సై రాజు ప్రారంభించారు. ఈ క్రీడలను ఉద్దేశించి గ్రామ సర్పంచ్ శ్వేత శివకుమార్, మాజీ యంపిటీసి రామకృష్ణ, వార్డ్ మెంబర్లు, ఎస్ఎఫ్ఐ మాజీ జిల్లా అధ్యక్షులు మోహన్ మాట్లాడుతూ యువకులు చెడు దారి చెడు వ్యసనాల వైపు వెళ్లకుండా గ్రామంలో యువకులు ఆటలు ఆడుతూ మంచి శరీర దేహాదార్యుడం పొంది, పోలీస్,మిలిటరీలలో అవకాశం పొందాలి,అలాగేయువకులు చేడువ్యసనాలు మందు,మత్తు పదార్థాలను వదిలి గ్రామంలో సంక్రాంత్రి సందర్భంగా డివైఎఫ్ఐ, ఎస్ఎఫ్ఐ ఆద్వర్యంలో యువకులను,విద్యార్థులను మంచి ఆట, పాటలోతో పండుగ వాతావరణం కల్పించాలని ఉద్దేశంతో ఈ ఆటలు ప్రారంభించడం జరిగింది. ఈ ఆటలు ప్రారంభంలో, నిర్వాహకులు నరసింహ, చరణ్ దాస్, వెంకటప్ప, గణేష్ డివైఎఫ్,ఎస్ఎఫ్ఐ నాయకులు,మనోహర్,రాజు, వెంకటప్ప, రఘు మారుతీ,మోహన్, తదితరులు పాల్గొన్నారు.

## లాల్ బహదూర్ శాస్త్రి సేవలు మరువలేనివి



లాల్ బహుదూర్ శాస్త్రి చిత్రపటానికి నివాళులర్పిస్తున్న దృశ్యం

**కొల్లాపూర్, జనవరి 11 ప్రభాతవార్త :** ప్రముఖ స్వాతంత్ర సమరయోధులు గాంధీయవాది నీతికి నిజాయితీకి వన్నెతెచ్చిన నిరాడంబర జీవి మాజీ ప్రధానమంత్రి స్వర్గీయ లాల్‌బహదూర్ శాస్త్రి 60వ వర్ధంతి సందర్భంగా కొల్లాపూర్ పట్టణంలోని శ్రీవాణి విద్యానికేతన్‌లో లాల్ బహదూర్ శాస్త్రి చిత్రపటానికి పూలమాల వేసి కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఇందిరాగాంధీ ఉమ్మడి జిల్లా అభిమాన సంఘం అధ్యక్షులు పిసిసి కార్యనిర్వాహక కార్యదర్శి రంగినేని జగదీశ్వరుడు మాట్లాడుతూ మాజీ ప్రధానమంత్రి లాల్‌బహదూర్ శాస్త్రి జీవితం నిరాడంబరమైన జీవితమని నీతికి నిజాయితీకి నిలువెత్తు నిదర్శనం అని స్వచ్ఛమైన జీవితమని, జై జవాన్ జై కిసాన్ నినా దకర్త లాల్ బహదూర్‌శాస్త్రిని రంగినేని జగదీశ్వరుడు వారిని వేనోట కొనియాడారు. ఆయన జీవితాన్ని వారి గొప్ప గొప్ప మాట లను కేంద్రంలోని పరిపాలకులు ఆదర్శం చేసుకోవాలని పిలుపుని చ్చారు. ఈ సందర్భంగా చిన్నారులకు పండ్లు, బ్రెడ్లు అందజేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, న్యాయవాది మధుసూదన్ రావు, జమీల్ అహ్మద్ ఖాన్,రజక స్వామి, వెంకట స్వామి, మెహదీ నవాజ్ పాల్గొన్నారు.

## 14న గోదాదేవి కల్యాణం

**చిన్న చింతకుంట, జనవరి 11 ప్రభాతవార్త :** కలియుగ ప్రత్యక్ష దైవమైన తిరుమల తిరుపతి వెంకటేశ్వరుడి ప్రతిరూపంగా కొలవబడుతున్న శ్రీ కురుమూర్తి స్వామి దేవస్థానంలో ఈనెల 14న గోదాదేవి కళ్యాణం అత్యంత వైభవంగా నిర్వహిస్తున్నట్లు దేవస్థానం ఆలయ ఈవో మదనేశ్వర్ రెడ్డి, దేవస్థాన చైర్మన్ గౌని గోవర్ధన్ రెడ్డిలు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ధనుర్మాస పవిత్రోత్సవాలు భాగంగా ప్రతి ఏటా నిర్వహించే గోదాదేవి కళ్యాణంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని శ్రీ కురుమూర్తి స్వామి ఆశీస్సులు పొందాలని వారు తెలిపారు.

## ఆలయ అభివృద్ధికి సహకరిస్తా

స్నేహ కంపెనీ ఎండి రాంరెడ్డి



శ్రీకురుమూర్తి స్వామి దర్శించుకుంటున్న స్నేహ కంపెనీ ఎండి

**చిన్న చింతకుంట, జనవరి 11 ప్రభాతవార్త :** పేదల తిరుపతిగా పేరుగాంచిన శ్రీ కురుమూర్తి స్వామి ఆలయ అభివృద్ధికి తన వంతు సహకారం అందిస్తానని స్నేహ కంపెనీ ఎండి రామ్‌రెడ్డి తెలిపారు. ఆదివారం శ్రీ కురుమూర్తి స్వామిని స్నేహ కంపెనీ ఎండి రామిరెడ్డి దంపతులు దర్శించుకున్నారు. ఆలయ అర్చకులు వారిని ఘన స్వాగతం పలికారు. స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకులు వారికి ఆలయ విశిష్టతను వివరించి శాలువాతో సత్కరించి ఆశీర్వచనాలు అందించారు. ఉద్దాల మండపంలో స్వామివారి పాదుకలను తాకి పునీతులయ్యారు. శ్రీ కురుమూర్తి స్వామివారిని దర్శించుకోవడం పూర్వజన్మ సుకృతంగా భావిస్తున్నామని వారు తెలిపారు.

## రెడ్డి సంఘ నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆవిష్కరించిన ఎమ్మెల్యే



**వెల్దండ, జనవరి 11 ప్రభాతవార్త:** వెల్దండ మండల కేంద్ర సమీపంలోని చెన్నారెడ్డి ఫంక్షన్‌హాల్‌లో పాలమూరు రెడ్డి సేవా సమితి కల్వకుర్తి నియోజకవర్గ నూతన సంవత్సర క్యాలెండర్‌ను రెడ్డి బంధువులతో కలిసి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి ఆవిష్కరించారు. కార్యక్రమంలో రెడ్డి సేవా సమితి నియోజకవర్గ అధ్యక్షులు పసుల శేఖర్ రెడ్డి, సూదిని రాంరెడ్డి, వెల్దండ మాజీ సర్పంచ్ యెన్నం భూపతిరెడ్డి, రెడ్డి సోదరులు సురేందర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి తోపాటు తదితరులు ఉన్నారు.

## ప్రభుత్వ పథకాల లబ్ధిపై ఎన్ఎస్ఎస్ వాలంటీర్ల సర్వే



ప్రభుత్వ పథకాలపై ఇంటింటికి సర్వే చేస్తున్న ఎన్ఎస్ఎస్ విద్యార్థులు

**మల్దకల్ జనవరి11, ప్రభాతవార్త:** ప్రభుత్వ జూనియర్ కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్ 1 నెత్తువాని పల్లి యూనిట్ 2 నేతువాని పల్లి తండాలలో కొనసాగుతున్న ప్రత్యేక శీతకాల శిబిరం 3 వ రోజులో భాగంగా వాలంటీర్స్ ఇంకుడు గుంతలు, మరుగుదొడ్ల వాడకం పైనఅవగాహన ర్యాలీ నిర్వహించారు. తదుపరి శ్రమ దానం చేసి అనంతరం ప్రభుత్వ పథకాల ఏ విధంగా అందుతున్నాయి మరియు లబ్ధి దారులపైన సర్వే చేయడం జరిగింది. ఈ సర్వే రిపోర్ట్ ను క్రోడీకరించి జిల్లా యంత్రాగానికి ఇవ్వనున్నట్లు ప్రోగ్రామ్ ఆఫీసర్స్ రామాంజనేయులుగౌడ్, భాగ్యలక్ష్మి తెలిపారు. ఈ కార్యక్రమం లో సర్పంచ్ పద్మ వెంకటేష్ నాయక్ మరియు గ్రామ యువత పాల్గొన్నారు.

## క్రీడలు మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయి

-రాచూర్ సర్పంచ్ గున్నేళ్ల శ్రీనివాస్



కొంగళ్ళ రాఘవేందర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న దృశ్యం

**వెల్దండ, జనవరి 11 ప్రభాతవార్త:** వెల్దండ మండల పరిధిలోని రాచూర్ గ్రామంలో స్వర్గీయ కొంగళ్ళ రాఘవేందర్ స్మారకార్థం నిర్వహించిన వాలీబాల్ తాలుకా స్థాయి టోర్నమెంట్ నిర్వహించారు. ఈ సందర్భంగా టోర్నమెంట్‌ను సర్పంచ్ శ్రీనివాస్, మాజీ ఉప సర్పంచ్ పర్వతాలు, జర్నలిస్ట్ మల్లేష్ ముదిరాజ్, వార్డు సభ్యులు రమేష్ ముదిరాజ్, చంద్రశేఖర్ తదితరులు కొంగళ్ళ రాఘవేందర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి క్రీడలను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్వర్గీయ రాఘవేందర్ స్మారకార్థం యువకులు వాలీబాల్ టోర్నమెంట్‌నిర్వహించడం అభినందనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో క్రీడాకారులు యువకులు ప్రేమ్ సాగర్, సురేందర్ గౌడ్, బాలకృష్ణ, ప్రహ్లాద్, శ్రావణ్, కేశవులు, జయరాం, సాయి,శివ,గౌతమ్, నరసింహ పాల్గొన్నారు.

## క్రికెట్ పోటీలను ప్రారంభించిన సర్పంచ్

**శ్రీరంగాపూర్,జనవరి 11 ప్రభాతవార్త:** శ్రీరంగాపూర్ మండలంలోని వెంకటపురం గ్రామంలో వీపీఎల్ 12 క్రికెట్ పోటీలను గ్రామ సర్పంచ్ సుర గౌని భారతి ఎల్లగౌడ్ ప్రారంభించారు. సర్పంచు సురగౌని భారతి ఎల్లగౌడ్ మాట్లాడుతూ క్రీడల వల్ల యువకులకు మానసిక ఉల్లాసం, శారీరక ఉత్సవంతో యువకుల్లో ఐక్యత భావం ఏర్పడడానికి క్రీడలు ఎంతో ఉపయోగపడతాయని పేర్కొన్నారు. గ్రామ అభివృద్ధి కోసం గ్రామంలో అందరూ కలిసికట్టుగా ఐక్యతతో ఉండి గ్రామ అభివృద్ధికి సహకరించాలని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ ఉప సర్పంచ్, మాజీ సర్పంచులు, ఉపసర్పంచులు, యువకులు, పెద్దలు, వార్డు మెంబర్లు తదితరులు పాల్గొన్నారు.



క్రికెట్ పోటీలను ప్రారంభిస్తున్న దృశ్యం

# సంస్కృతి,సాంప్రదాయాలకు చిహ్నం సంక్రాంతి పండుగ

**ముగ్గులు, గంగిరెద్దులు, పతంగుల పోటీలతో సంక్రాంతి సంబరాలు ఐక్యతను పెంచుతాయి**

**బహుమతుల ప్రదానోత్సవంలో మాజీ ఎంపి రావుల**

**వనపర్తి, జనవరి 11 ప్రభాతవార్త :** సంక్రాంతి పండగ ప్రాంతానికి ప్రతికా అని మాజీ ఎంపీ రావుల పేర్కొన్నారు. ఆదివారం మాజీ కౌన్సిలర్ భారతి ప్రేమ్ నాథ్ రెడ్డి ఆధ్వర్యంలో 29వార్డు అమ్మ వారి పార్క్‌లో నిర్వహించిన ముగ్గుల పోటీలలో మాజీ ఎంపి,బిఆర్ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రావుల.చంద్రశేఖర్ రెడ్డి పాల్గొని విజేతలకు బహుమతులు అందించి నిర్వాహకులను సన్మానించి అభినందించారు. ఈ సందర్భంగా రావుల మాట్లాడుతూ సంక్రాంతి పండుగ మన సంస్కృతి, సాంప్రదాయాలకు చిహ్నం నిలుస్తుందని ఈరోజు పెద్దఎత్తున ముగ్గుల పోటీలలో పాల్గొని ప్రస్తుతం సమాజములో ఆవిష్కరింపబడుతున్న అంశాలను మహిళలు చూపారని అభినందించారు. గంగిరెద్దుల విన్యాసాలను వీక్షించిబాలబాలికలకు పతంగులుఅందించి సంక్రాంతి సంబరాలు ప్రారంభించారు. కనుమరుగవుతున్న సంప్రదాయాలను వెలుగులోకి తెచ్చిన నిర్వాహకులను సన్మానించి అభినందించారు. మొదటి బహుమతి విజేత శివమ్మ,రెండవ విజేత సిరి,మూడవ విజేత సుజాతలకు నిర్వాహకులు ఇచ్చిన బహుమతులు రూ.10 వేలు,రూ. 5 వేలు,రూ. 2500లతో పాటు రావుల ప్రత్యేకంగా కుంకుమ భరణిలు బహుకరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా మీడియా కన్వీనర్ నందిమల్ల.అశోక్,మాజీ కౌన్సిలర్ భారతి ప్రేమ్‌నాథ్‌రెడ్డి, నిర్వాహకులు కె.రమేష్ చంద్ర,సత్యనారాయణ రెడ్డి,మారం.బాలేశ్వరయ్య, రామచంద్రారెడ్డి, పలుస శంకర్‌గౌడ్, బైరోజు చంద్రశేఖర్, చీర్ల రాజేందర్ నాయకులు ఎండి గౌస్, నందిమల్ల రమేష్, సయ్యద్, జమీల్, కిషోర్ కుమార్ రెడ్డి, అమరేందర్, బాలు నాయుడు, ఖాదర్, వహీద్, ముద్దుసార్, తదితరులు పాల్గొన్నారు.



గంగిరెద్దుల విన్యాసాలు వీక్షిస్తున్న మాజీ ఎంపీ



ముగ్గుల పోటీ విజేతలకు బహుమతులు ప్రదానం చేస్తున్న మాజీ ఎంపీ రావుల

# కొత్త అక్రిడేషన్ అమలు చేయడంలో విఫలమవుతున్న ప్రభుత్వం

- **జిఓ నెంబర్ 252ను సవరించాలి**
- **టీడబ్ల్యూజెఎఫ్ రాష్ట్ర కన్వీనర్ మామిడి సోమయ్య**

**గద్వాల జనవరి 11, ప్రభాతవార్త:** జర్నలిస్టుల అక్రిడేషన్ అమలుచేయడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలమవుతుందని, జర్నలిస్టుల సంక్షేమం కోసం కొత్తగా ప్రవేశపెట్టిన జిఓ నెంబర్ 252లో వున్న లోపల వల్ల జర్నలిస్టులకు అన్యాయం జరుగుతుందని, వెంటనే వాటిని సవరించి వెంటనే జర్నలిస్టులకు కొత్త అక్రిడేషన్ లు అమలు చేయాలని టి డబ్ల్యూ జె ఎఫ్ రాష్ట్ర కన్వీనర్ మామిడి సోమయ్య అన్నారు.ఆదివారం గద్వాల పట్టణంలోని అనంత ఫంక్షన్ హాల్ లో టీడబ్ల్యూజెఎఫ్ జోగులాంబ గద్వాల జిల్లా 3వ మహాసభలు నిర్వహించారు. ఈ మహాసభలకు ముఖ్యతిదులుగా టీడబ్ల్యూజెఎఫ్ జాతీయ సభ్యులు పులిపలుకులఆనందం,రాష్ట్ర నాయకులు మామిడి సోమయ్య,బండి విజయ్ కుమార్, జగన్ తన్నీరు శ్రీనివాస్, బాబూరావు, వనపర్తి జిల్లా ప్రధాన కార్యదర్శి రామకృష్ణరెడ్డిలు హాజరయ్యారు.ఈ మహాసభను ఉద్దేశించి వారు మాట్లాడుతూ రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు ఫోర్త్ ఎస్టేట్ ను నిరక్ష్యంల్ల చేస్తున్నారని, జర్నలిస్టుల సంక్షేమం కోసం బడ్జెట్ కూడా కేటాయించడం లేదని వారు అన్నారు. పాత జి ఓ లో మార్చి కొత్తగా ప్రవేశ పెట్టిన జి ఓ 252 జర్నలిస్టుల సంక్షేమానికి యోగ్యతగా లేదని ,జిఓ ను వెంటనే సవరించి జర్నలిస్టుల సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. ప్రస్తుతం రాష్ట్రంలో జర్నలిస్టుల సంక్షేమం కోసం 42కోట్ల నిధులు ఉన్నాయని, ఈ నిధులు జర్నలిస్టుల సంక్షేమం కోసం కేటాయించాయని ఆకాల మరణం చెందిన విలేఖరుల కుటుంబాలకు లక్ష రూపాయలు నగదు, భార్య కు పింక్షన్ సౌకర్యం,పిల్లలకు ఉచితచదువు, ఆర్థికసహాయంగా ఈ నిధులు ఉపయోగపడతాయని తెలిపారు. రాష్ట్రంలో వున్న అర్హులైన వర్కింగ్ జర్నలిస్టులకు ఈ నిధులు సరిపోవు అని, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రతి ఏటా జర్నలిస్టుల సంక్షేమం కోసం బడ్జెట్ కేటాయించాలని డిమాండ్ చేశారు. గతంలో ఏ పీడబ్ల్యూ జె ఎఫ్ వున్న సంఘం తెలంగాణ వచ్చాక టీ డబ్ల్యూ జె ఎఫ్ గా మారిందని, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో,తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు అయ్యాక గత 18 సంవత్సరాలుగా జర్నలిస్టుల సంక్షేమం కోసం నిరంతర పోరాటాలు చేసిన సంఘం టి డబ్ల్యూ జె ఎఫ్ సంఘం అని అన్నారు. జర్నలిస్టుల సంక్షేమం కోసం నిస్వార్థంగా పనిచేస్తూ, ప్రభుత్వాలతో గొప్పపేరు గాంచిన ఈ సంఘాన్ని కొందరు వ్యక్తులు వారిస్వార్థానికి పనిచేస్తూ, సంఘాన్ని భ్రష్టు పట్టించేకు కుట్రలు చేస్తున్నారని, వారికి త్వరలోనే చట్టపరంగాతగిన బుద్దిన బుద్ధి చెప్తామని అన్నారు. రాబోయే రోజుల్లో రాష్ట్రంలో వున్న అన్ని జర్నలిస్టుల సంఘాల కన్నా టీ డబ్ల్యూ జెఎఫ్ జర్నలిస్టులసంఘం చాలా బలోపేతంగా తయారు అవుతుందని, ప్రతి విలేకరికి ప్రభుత్వసంక్షేమ పథకాలుఅందేలా నిరంతరకృషి చేస్తుందనివారు అన్నారు.

**విలేకరుల కోసం నా వంతు సహాయం ఎల్లప్పుడూ ఉంటుంది : ఎమ్మెల్యే**

విలేకర్ల సంక్షేమం కోసం ఎల్లప్పుడూ నా వంతు సహాయ సహకారాలు ఉంటాయని అన్నారు.జర్నలిస్టుల ఇళ్ల స్థలాల సమస్య కోర్టులో నడుస్తుందని, కోర్టు తీర్పు అనంతరం ఇళ్ల స్థలాలుతప్పక ఇస్తామనిహామీ ఇచ్చారు.గతంలో జర్నలిస్టుల ఇళ్ల స్థలాల కోసం భూమిని కూడా చూడడం జరిగిందని అన్నారు. అదే విధంగా ప్రెస్ క్లబ్ కోసం కూడా కృషి చేస్తున్నట్లు తెలిపారు. అనంతరం ఈ మహాసభలలోటీడబ్ల్యూజెఎఫ్ జిల్లా నూతనకమిటీని ఎన్నుకున్నారు. ఈమహాసభలలో టీడబ్ల్యూజెఎఫ్ జిల్లా నాయకులు అక్బర్‌బాషా, గిరిబాబు, అమరాయి శ్రీనివాసులు,రాజగారిసురేష్, రవిప్రకాష్, గౌడం పల్లి నాగరాజు, ధరూర్ కృష్ణ, బీసన్న, వెంకటేష్,గౌరీ శెట్టి నరేష్ , పెద్దపాటి నర్సింహా బి జే సిరిగిరి కృష్ణ, దేవరాజు, జిల్లాలోని పలు మండలాల విలేకర్లు, పట్టణ విలేకర్లు పాల్గొన్నారు.



ఎమ్మెల్యే కృష్ణ మోహన్‌రెడ్డిని సన్మానిస్తున్న మామిడి సోమయ్య



నూతన కమిటీ సభ్యులను సన్మానిస్తున్న మామిడి సోమయ్య



మహా సభలకు హాజరైన జర్నలిస్టులు

## నేడు డిసీసీ అధ్యక్షులుగా ప్రశాంత్ కుమార్‌రెడ్డి ప్రమాణ స్వీకారం

**నారాయణ పేట, జనవరి 11 ప్రభాతవార్త :** నారాయణపేట జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా నియమితులైన కె. ప్రశాంత్ కుమార్ రెడ్డి నేడు జిల్లా కేంద్రంలో అధికారికంగా ప్రమాణ స్వీకారం చేయ నున్నట్లు పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు ఎండి.సలీం ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. మధ్యాహ్నం 1.00 గంటలకు స్థానిక మెట్రో ఫంక్షన్ హాల్‌లో ఈ ప్రమాణ స్వీకార కార్యక్రమం జరగనుంది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర మంత్రి వర్యులు వాకిటి శ్రీహరి, రాష్ట్ర ప్రణాళిక సంఘంఉపాధ్యక్షులు చిన్నారెడ్డి, మైనార్టీ కార్పొరేషన్ చైర్మన్ ఓబేదుల్లా కొత్వాల్, నియోజకవర్గ ఇంచార్జీలు ఏనుముల తిరుపతిరెడ్డి, కుంభం శివకుమార్‌రెడ్డి హాజరు కానున్నా రు. అలాగే ఉమ్మడి జిల్లా డిసీసీఅధ్యక్షులు, గ్రంథాలయ చైర్మెన్లు,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తదితరులుపాల్గొననున్నట్లు తెలిపారు.ఈ సందర్భంగా జిల్లాలోని అన్ని మండలాల కాంగ్రెస్ అధ్యక్షులు, పార్టీ అనుబంధసంఘాల అధ్యక్షులు, సీనియర్ నాయ కులు, కార్యకర్తలు, పార్టీ అభిమానులు పెద్ద సంఖ్యలో హాజరై ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

## శతజయంతి ఉత్సవాలు అదిరిపోవాలి

- మాజీ మంత్రి డా. సి లక్ష్మారెడ్డి



ఆడియోను ఆవిష్కరిస్తున్న మాజీ మంత్రి లక్ష్మారెడ్డి

**జడ్చర్ల, జనవరి 11 ప్రభాతవార్త:** జడ్పీహెచ్ఎస్ బాదేపల్లి శత జయంతి ఉత్సవాలు అద్భుతంగా, వైభవంగా నిర్వహించాలని మాజీ మంత్రి డా. సి లక్ష్మారెడ్డి సూచించారు. ఆదివారం ఉత్సవాలకు సంబంధించిన ఆడియో ని ఆయన ఉత్సవ కమిటీ సభ్యులతో కలిసి లక్ష్మారెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా లక్ష్మారెడ్డి మాట్లాడుతూ 100 ఏండ్ల కాలంలో వేలాదిమంది ఇదే పాఠశాలలో విద్యను అభ్యసించి నేడు దేశ విదేశాల్లో అత్యున్నత స్థానాలలో ఉండి పాఠశాల ఖ్యాతిని విస్తరింప చేస్తున్నారని పేర్కొన్నారు. అంతేకాకుండా పాఠశాలలో చదివిన పూర్వ విద్యార్థులు నేడు అత్యున్నత ఉద్యోగాలు చేస్తూ పాఠశాల అభ్యున్నతికి సహకరిస్తున్నారని చెప్పారు. పాఠశాల అభివృద్ధికి తాను ఎల్లవేళలా అండగా ఉంటానని అన్ని రకాల సహాయ సహకారాలు అందిస్తానని మరోసారి కమిటీ సభ్యులకు తెలిపారు.

## కౌకుంట్ల మండల ప్రజలకు సంక్రాంతి శుభాకాంక్షలు

**కాంగ్రెస్ గ్రామ కమిటీ గౌరవ సలహాదారులు తుమ్మల నరసింహారెడ్డి**

**దేవరకద్ర, జనవరి11 ప్రభాతవార్త:** కౌకుంట్ల మండల ప్రజలకు, దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డికి భోగి, కనుమ, సంక్రాంతి పండుగ శుభాకాంక్షలు కౌకుంట్ల మండల కాంగ్రెస్ కమిటీ గౌరవ సలహాదారులు తుమ్మల నరసింహారెడ్డి తెలియజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాడి పంటలు, సుఖ శాంతులతో ప్రజలు తులతూగాలని ఆకాంక్షించారు. పండుగలు మన వారసత్వ ప్రతీకలని పేర్కొన్నారు. సంస్కృతి, సాంప్రదాయాలకు, అత్యంత విలువ ఇచ్చే కౌకుంట్ల ప్రజలు నిత్యం సుఖసంతోషాలతో విలసిల్లాలని ఆయన అభిలషించారు. ప్రతి ఇల్లు సిరిసంపదలతో తులతూగాలని ఆకాంక్షించారు. బంధుమిత్రులతో కలిసి సంక్రాంతి సంబురాలను ప్రశాంతంగా జరుపుకోవాలని తుమ్మల నరసింహారెడ్డి తెలిపారు.

## టిఆర్ఎస్ పార్టీ సర్పంచులను సన్మానించనున్న కేటీఆర్

**కోయిలకొండ జనవరి 11, ప్రభాతవార్త:** మాజీ మంత్రివర్యులు, టిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ నేడు జిల్లా కేంద్రంలో నిర్వహించే సమావేశంలో మండలంలోని టిఆర్ఎస్ పార్టీ సర్పంచులను, ఉప సర్పంచ్ లను సన్మానించనున్నారని నారాయణపేట నియోజకవర్గం టిఆర్ఎస్ పార్టీ సమన్వయకర్త ఎస్ రవీందర్ రెడ్డి అన్నారు. ఆదివారం మండలంలోని ఖాజీపూర్ గ్రామంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ కేటీఆర్ సభను విజయవంతం చేసేందుకు మండలంలోని ప్రతి గ్రామం నుంచి 30 బైకులకు మించకుండా ర్యాలీ గా బయలుదేరి జిల్లా కేంద్రానికి చేరుకొని ఎస్వీఎస్ హాస్పిటల్ పక్కనగల పిస్తా హౌస్ దగ్గరకు చేరుకోవాలని ఆయన సూచించారు. ఇట్టి కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు మండల టిఆర్ఎస్ పార్టీ ప్రజా ప్రతినిధులు, మాజీ ప్రజా ప్రతి నిధులు పార్టీ అనుబంధ కమిటీ సభ్యులు, సోషల్ మీడియా వారియర్స్ తదితరులు హాజరు కావాలన్నారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ నేతలు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న టిఆర్ఎస్ పార్టీ నేతలు

# 42 రిజర్వేషన్లను 9వ షెడ్యూల్లో చేర్చాలి

- బిసిఐఎఫ్ చైర్మన్ టి.చిరంజీవులు



మాట్లాడుతున్న బిసిఐఎఫ్ చైర్మన్ టి.చిరంజీవులు

**మహబూబ్‌నగర్, జనవరి11 ప్రభాతవార్త:** పాలమూరు సామాజిక న్యాయసభలో బీసీఐఎఫ్ చైర్మన్ టి.చిరంజీవులు మాట్లాడుతూ జీవోలతో ఏమీ కాదని మొదటి నుంచి చెప్పిన ఏకైక బీసీ ఉద్యమ సంస్థ బీసీఐఎఫ్ అని పేర్కొన్నారు.42 శాతం రిజర్వేషన్లను ఇస్తామని చెప్పి కాంగ్రెస్ పార్టీ 17.7% మాత్రమే ఇచ్చి చేతులు దులుపుకొని బీసీలను నయవంచన చేసిందని బిసిఐఎఫ్ అందించిన చైతన్యంతో పుస్తకాల సమాచారంతో ఎస్సీ, ఎస్టీ, బీసీ జేఏసీ సహకా రంతో 84 సర్పంచ్ స్థానాలు గెలిచి బిసి బహుజన ఉద్యమ చరిత్రలో ఒక సువర్ణ అధ్యయనం లిఖించిందని పాలమూరు సామాజిక న్యాయ సభ స్ఫూర్తితో 2029లో బహుజన శక్తిగా మారుద్దామని పేర్కొన్నారు. బీసీఎస్సీఎస్టీ జేఏసీ చైర్మన్ విశారధన్ మహారాజు మాట్లాడుతూ బీసీ, ఎస్సీ, ఎస్టీలు తమ పూర్వీకులు అయిన సర్వాయి పాపన్న పండుగ సాయన్న లాంటి మహనీయులను త్యాగాన్ని అర్థం చేసుకున్నప్పుడే మాత్రమే భోజన రాజ్యాధికారం సాధ్యమవుతుందని పేర్కొన్నారు. పాలమూరు సామాజిక న్యాయ సభ ఏకగ్రీవంగా పలు తీర్మానాలు ఆమోదించింది. 1. పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టుకు తగినన్ని నిధులు ఇచ్చి యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలి. 2. జరగబోయే ఎంపీటీసీ జడ్పిటిసి మున్సిపల్ ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్లను ఇచ్చి కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లోకి పోవాలి. 3. విద్యా ఉద్యోగాల్లో 42 బిల్లును రాజ్యాంగ బద్ధంగా అమలు చేయాలి. ఈ కార్యక్రమంలో టి చిరంజీవి, విశారదన్ మహరాజ్, సంగం సూర్యారావు, బాలరాజ్ గౌడ్, అవ్వరు వేణు కుమార్, చేన్న శ్రీకాంత్, ఎర్ర మాధవ్ వెంకన్న, కర్నాటి మనోహర్, వి. వెంకన్న గౌడ్, అంబాల నారాయణ గౌడ్, ఎలికట్టే విజయ్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు. మహబూబ్‌నగర్ జిల్లా నుంచి వి.శ్రీనివాస్ గౌడ్, సంజు ముదిరాజ్, ఆనంద్ గౌడ్, వీర బ్రహ్మచారి, బెక్కరి జనార్ధన్, లక్ష్మణ్ గౌడ్, రమేష్ గౌడ్, విజయ్‌కుమార్, జుర్రు నారాయణ యాదవ్, మోడాల శ్రీనివాస్ సాగర్, సారంగి లక్షీ ్రకాంత్, థాయప్ప, వెంకన్న నర్సయ్య యాదవ్, కోరమోని వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

# మహిళా ఆర్థిక సాధికారత దేశాభివృద్ధికి పునాది

**కోయిలకొండ, జనవరి 11 ప్రభాతవార్త:** మహిళల ఆర్థిక సాధికారత దేశ అభివృద్ధికి పునాది అని వందే మాతరం రవీంద్ర అన్నారు. కోయిలకొండ మండలం గార్లపాడు ఉన్నత పాఠశాలలో గత 90 రోజుల పాటు కుట్టు మిషన్ శిక్షణ అనంతరం కుట్టుమిషన్ పంపిణీ చేసారు. ఈ సందర్భంగా వందేమాతరం రవీందర్ మాట్లాడారు. మహిళలు ఆర్థికంగా స్వతంత్రులైతే, వారు తమ కుటుంబాలకు, సమాజానికి, దేశానికి మరింత సహకరించాలన్నారు. మహిళల ఆర్థికవృద్ధితో సమాజంలో సమానత్వం నెలకొంటుం దని, పిల్లల విద్యా, ఆరోగ్యం మెరుగు పడతాయ న్నారు.అందుకే మహిళల ఆర్థికసాధికారతకు ప్రభుత్వాలు,సమాజం, వ్యక్తులు కలిసి పనిచేయాలన్నారు.రైస్ సంస్థ అధ్యక్షుడు అమరేందర్ గౌడ్ మాట్లాడుతూ యునైటెడ్ వే ఆఫ్ హైదరాబాద్ ఆర్థిక సహకారంతో రైస్ రూరల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ సెంటర్ ద్వారా గ్రామీణ మహిళల్లో ఉపాధి అవకాశాలు పెంచడం కొరకు 90 రోజులపాటు మహిళలకు ఉచిత కుట్టు మిషన్ శిక్షణ ఇప్పించి వారికి కుట్టుమిషన్లను పంపిణీ చేస్తున్నాము. దీని ద్వారా గ్రామాలలో వసతి వలసలు తగ్గి గ్రామాలు బలపడతాయని మా సంస్థ యొక్క ఉద్దేశం.ఈ కార్యక్రమంలో రైస్ స్వచ్ఛంద సంస్థ కోశాధికారి నరేష్‌రెడ్డి మాట్లాడుతూ గ్రామాలలో మహిళలు ఆర్థిక స్తోమత కలిగినప్పుడు కుటుంబాలుమెరుగవుతాయి. మీ పిల్లల చదువులు బాగుపడతాయి మీ పిల్లలను ప్రయోజకులుగా తీర్చిదిద్దు తాయని దానివల్ల గ్రామాలు కూడా కళకళలాడతాయని తెలిపారు. కుట్టు మిషన్ నిర్వాహకులు రవీందర్ రెడ్డి, వెంకట్రామారెడ్డి, అభంగపట్నం సర్పంచ్ వంశీ, ఉపసర్పంచ్ రాజమణి, ఉప సర్పంచ్ నారాయణ, చంద్రశేఖర చారి పాల్గొన్నారు.



కుట్టు మిషన్ పంపిణీ చేస్తున్న దృశ్యం

# ఓబన్న ధైర్య సాహసాలు ప్రశంసనీయం

**గద్వాల,జనవరి 11, ప్రభాతవార్త:** స్వాతంత్ర సమరయోధుడు వడ్డెర ఓబన్న బ్రిటిష్ వారికి వ్యతిరేకంగా స్వాతంత్రోద్యమంలో చూపిన ధైర్య సాహసాలు ప్రశంసనీయమని కలెక్టరేట్ ఏవో భూపాల్ రెడ్డి అన్నారు. స్వాతంత్ర సమరయోధుడు వడ్డెర ఓబన్న జయంతిని రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా ప్రకటించడంతో బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఆదివారం కలెక్టరేట్ వద్ద ఓబన్న 219వ జయంతి వేడుకలు నిర్వహించారు. అధికారులు, వడ్డెర సంఘం నేతలు ఓబన్న చిత్రపటానికి పూలమాలలు వేసి పూజలు చేశారు.ఈ సందర్భంగా ఏవో భూపాల్ రెడ్డి మాట్లాడుతూ ఉయ్యాలవాడ నరసింహారెడ్డి కి సైన్యాధ్యక్షుడిగా ఓబన్న బ్రిటిష్ ఈస్ట్ ఇండియా కంపెనీకి వ్యతిరేకంగా విరోచిత పోరాటం చేశారన్నారు. ఓబన్న చరిత్రను భవిష్యత్తు తరాలు గుర్తించుకునేలా ఏటా ఆయన జయంతిని నిర్వహించి స్మరించుకుంటున్నామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బిసి సంక్షేమ శాఖ అధికారి అక్బర్ పాషా, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ నుషిత, వడ్డెర ఉద్యోగ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు నాగరాజు, జిల్లా వడ్డెర సంఘం అధ్యక్షుడు గోవిందరాజు, ఇతర సభ్యులు గోపాల్, కృష్ణ, నరసింహులు, రాములు, రవీంద్రబాబు, రామకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.



ఓబన్న చిత్ర పటానికి పూలమాల వేసి నివాళ్ళు అర్పిస్తున్న జిల్లా కలెక్టరేట్ అధికారులు, తదితరులు

## కోయిలకొండలో క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభం

**కోయిలకొండ జనవరి 11, ప్రభాతవార్త:** ప్రజా ప్రతిమండల కేంద్రమైన కోయిలకొండలో యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆదివారం ప్రీమియర్ లీగ్ క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభమైంది. ఈ టోర్నమెంటును గ్రామ సర్పంచ్ సుజాత ఆనంద్, గ్రామ పెద్దలు, నాయకులు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో క్రీడా పోటీలు నిర్వహించడం శుభ పరిణామం అన్నారు. క్రీడలు మానసి కొల్లాసాన్ని కలిగిస్తాయన్నారు. క్రీడలలో ఓటమి గెలుపులను సమానంగా స్వీకరించాలన్నారు. క్రీడలలో క్రీడాకారులు ఓడిన గెలుపుకు నాందిగా భావించి ముందుకు సాగాలన్నారు. ఈ కార్యక్రమంలో యువకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## రెండేళ్లలో రూ.2 వేల కోట్లతో అభివృద్ధి

(మొదటి పేజీ తరువాయి)

తీర్చిదిద్దుతామని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. అనంతరం నగరంలోని వివిధ పార్టీలకు చెందిన కార్యకర్తలు ఎమ్మెల్యే ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు.ఈ కార్యక్రమంలో డిసిసి అధ్యక్షులు సంజీవ్ ముదిరాజ్,మైనారిటీ ఫైనాన్స్ కార్పోరేషన్ చైర్మన్ ఓబేదుల్లా కొత్వాల్, టిపిసిసి అధికార ప్రతినిధి జహీర్ అక్తర్, జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు సత్తూరు చంద్రకుమార్ గౌడ్, జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు వసంత, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వినోద్ కుమార్, ఎన్ పివెంకటేష్, బెక్కరి మధుసూదన్‌రెడ్డి, చలువగాలి రాఘవేందర్, మారే పల్లి సురేందర్ రెడ్డి, సిజె బెనహర్, బురుజు సుధాకర్ రెడ్డి, అలీం, శాంతన్నయాదవ్, మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ బెక్కెరి అనిత మధుసూదన్ రెడ్డి, వైస్ చైర్మన్ పెద్ద విజయ్ కుమార్, జిల్లా మత్స్య పారిశ్రామిక సహకార సంఘం పర్సన్ ఇంచార్జి గోనెల శ్రీనివాసులు, మాజీ మున్సిపల్ చైర్మన్ ఆనంద్ గౌడ్, వైస్ చైర్మన్ షబ్బీర్ అహ్మద్, డిసిసి ప్రధాన కార్యదర్శి సిరాజ్ ఖాద్రీ, కాంగ్రెస్ పార్టీ పట్టణ వర్కింగ్ ప్రెసిడెంట్ అజ్మత్ అలి, నాయకులు ఐఎన్టీయుసి రాములు యాదవ్, మైత్రి యాదయ్య, తఖి,జహీర్, అక్బర్, ఫైసల్ మాజీ మున్సిపల్ కౌన్సిలర్లు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కోడుగల్‌లో క్రికెట్ పోటీలు

**జడ్చర్ల, జనవరి 11 ప్రభాతవార్త:** జడ్చర్ల మండల పరిధిలోని కోడుగల్ గ్రామంలోక్రికెట్ పోటీలు నిర్వహిస్తున్నట్లు సర్పంచ్ సాయి రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఈనెల 14 నుంచి 16 వరకు మూడు రోజులపాటు క్రికెట్ పోటీలు నిర్వహించనున్నట్లు వెల్లడించారు. సంక్రాంతి పండుగ సందర్భంగా కోడుగల్ హైస్కూల్లో నిర్వహించే పోటీలకు జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరుకానున్నట్లు ఆయన తెలిపారు. పోటీల్లో గెలుపొందినవారికి మొదటి బహుమతిరూ.15000, రెండో బహుమతి రూ.10వేల నగదును అందజేయనున్నట్లు సర్పంచ్ తెలిపారు.

## వీరశైవ లింగాయత్ లింగ బలిజ మండల సంఘం అధ్యక్షుడికి ఘన సన్మానం



**కోయిలకొండ జనవరి 11, ప్రభాతవార్త:** ప్రజా ప్రతి వీరశైవ లింగాయత్ లింగ బలిజ మండల సంఘం అధ్యక్షుడిగా కొనసాగుతున్న ప్రవీణ్ ఇటీవల జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల్లో మండలంలోని లింగాల్ చేడు గ్రామ సర్పంచ్‌గా పోటీ చేసి భారీ మెజార్టీతో గెలిచిన శశికళ ప్రవీణ్ దంపతులకు, వార్డు సభ్యులకు వీరశైవ లింగాయత్ లింగ బలిజ మండల శాఖ సభ్యులు వారికి పూలమాలలతో, శాలువాలతో ఘనంగా సన్మానించారు. మండలంలో వీరశైవ లింగాయత్ బలిజ సంఘం రానున్న రోజుల్లో బలోపేతమై మరికొన్ని గ్రామాల్లో సర్పంచు ఉపసర్పంచ్ స్థానాలను కైవాసం చేసుకోవడం జరుగుతుందని వారుఈ సందర్భంగా అన్నారు. ఈ కార్యక్రమంలో వీరశైవలింగాయత్ లింగ బలిజ సంఘం సభ్యులు కే రాఘవేందర్, వీర రాఘవులు, చంద్రశేఖర్, మఠం మల్లికార్జున్, ఎం విశ్వనాథం, ఎంమల్లికార్జున్,బిశివరాజ్,బినాగరాజు, సిశివకుమార్ పాల్గొన్నారు.

## నేడు గోపన్‌పల్లిలో ఉచిత మెడికల్ క్యాంప్

**దేవరకద్ర,జనవరి 11 ప్రభాతవార్త:** స్వామి వివేకానంద జయంతి సందర్భంగా దేవరకద్ర మండలం, గోపన్ పల్లి గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఉచిత మెడికల్ క్యాంప్‌ను నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు సుందరయ్య గారి సురేందర్ రెడ్డి ఆదివారము వార్త ప్రకటనలో తెలిపారు. ఈ ఉచిత మెడికల్ క్యాంపు ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 2:00 గంటల వరకు శిబిరం కొనసాగుతుందని పేర్కొన్నారు. ఇందులో షుగర్ బీపీతో పాటు ఇతర పరీక్షలు నిర్వహిస్తున్నట్లు వివరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి హాజరవుతున్నారని తెలిపారు.ఈ ఉచిత మెడికల్ క్యాంపు శిబిరాన్ని గ్రామస్తులందరూ సద్వినియోగం చేసుకోవాలని కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఎస్.సురేందర్ రెడ్డి తెలిపారు.

## తపస్ రాష్ట్ర అదనపు ప్రధాన కార్యదర్శిగా షేర్ కృష్ణారెడ్డి, రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా మల్లికార్జున్



తపస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు, ప్రధాన కార్యదర్శులను సన్మానిస్తున్న దృశ్యం

**నారాయణపేట, జనవరి 11 ప్రభాతవార్త:** తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం తపస్ రాష్ట్ర అదనపు ప్రధాన కార్యదర్శిగా షేర్ కృష్ణారెడ్డిని, రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా మల్లికార్జున్‌లను నియమించినట్లు రాష్ట్ర అధ్యక్షుడు రాజశేఖర్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పెంటయ్య ఆధ్వర్యంలో ప్రకటించినట్లు జిల్లా అధ్యక్షుడు నరసింహ, జిల్లా ప్రధానకార్యదర్శి రవీందర్ తెలిపారు. భాగ్యనగర్‌లో నిర్వహించిన తపస్ రాష్ట్రకార్యవర్గ సమావేశంలో వీరికి రాష్ట్రస్థాయి బాధ్యతలను అధికారికంగా ప్రకటించినట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా షేర్ కృష్ణారెడ్డి, మల్లికార్జున్ మాట్లాడుతూ తమకు అప్పగించినబాధ్యతలను నిబద్ధతతో నిర్వహిస్తూ, ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం సంఘ వికాసం కోసం అంకితభావంతో పని చేస్తామని తెలిపారు.

## రాయవరంలో ప్రారంభమైన క్రికెట్ టోర్నమెంట్

**లింగాల, జనవరి 11 ప్రభాతవార్త:** సంక్రాంతి పండగ సందర్భంగా లింగాల మండలంలో గ్రామంలో ఆదివారం రాయవరం సర్పంచ్ పబ్బతి శ్రీను యాదవ్, క్యాంపు రాయవరం గ్రామ సర్పంచ్ బొల్లు నరేష్, ఏకలవ్య రాష్ట్ర అధ్యక్షులు ఉల్లంగోడ్ల రాజు క్రీడలను ప్రారంభించారు.ఈ సందర్భంగా గ్రామాల్లోని యువకులు, విద్యార్థులు క్రీడా స్ఫూర్తిని పెంపొందించుకోవాలని సూచించారు. మంచి వాతావరణంలో ఎటువంటి ఇబ్బందులు లేకుండా సంక్రాంతి పండుగ సందర్భంగా నిర్వహిస్తున్న పలు రకాల క్రీడలను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, మాజీ ఎంపిటిసి మోహన్ రెడ్డి,మాజీ ఉపసర్పంచ్ శివయ్య, క్రీడ సమన్వయ కర్త కేతావత్ శివనందన్, క్రీడ ఉత్సవ కమిటీ సభ్యులు శ్రీనివాసులు,రాములు, రాజు, మహేష్, పరమేష్, సుగ్రీవు, మహేష్, సత్యనారాయణ పాల్గొన్నారు .



రాయవరంలో క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభిస్తున్న దృశ్యం

# వెనుకబడిన వర్గాల అభివృద్ధే ప్రభుత్వ ప్రధాన లక్ష్యం

■ మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి

**మహబూబ్‌నగర్ బ్యూరో జనవరి 11 ప్రభాతవార్త:** మహబూబ్‌నగర్ నగరంలోని లక్ష్మీనగర్ కాలనీలో ఉన్న యాదవ సంక్షేమ సంఘం భవనాన్ని ముడా నిధులు రూ.10లక్షలతో అభివృద్ధి చేసి, అదే భవనంలో బీపి మండల్ పేరుతో ఏర్పాటు చేసిన స్టడీ హాల్‌ను మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఈ స్టడీ హాల్ బీసీ విద్యార్థులు, యువత చదువుకు అనుకూలమైన వాతావరణాన్ని కల్పిస్తుందని తెలిపారు. పోటీ పరీక్షలకు సిద్ధమయ్యే విద్యార్థులకు, వివిధ అవగాహన కార్యక్రమాలకు ఈ స్టడీ హాల్ ఎంతో ఉపయోగకరంగా మారుతుందని అన్నారు. పేద విద్యార్థులు చదువులో వెనుకబడకుండా ముందుకు సాగేందుకు ఇలాంటి సౌకర్యాలు అత్యంత అవసరమని పేర్కొన్నారు. సమాజంలో వెనుకబడిన వర్గాల అభివృద్ధే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, ముఖ్యంగా బీసీ విద్యార్థుల విద్యాభివృద్ధికి అవసరమైన మౌలిక వసతుల కల్పనకు ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. స్టడీ హాల్‌ల ద్వారా విద్యార్థులు తమ భవిష్యత్తును మెరుగ్గా నిర్మించుకునే అవకాశం లభిస్తుందని తెలిపారు. భవిష్యత్తులో



భవనాన్ని పరిశీలిస్తున్న ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి

కూడా విద్యా కేంద్రాలు, సంక్షేమ సంఘ భవనాల అభివృద్ధికి ప్రభుత్వ పరంగా, తనవంతుగా నిరంతరం కృషి చేస్తానని హామీ ఇచ్చారు. గత రెండు సంవత్సరాల కాలంలో ముఖ్యమంత్రి చొరవతో మహబూబ్‌నగర్ నియోజకవర్గానికి పలు అభివృద్ధి కార్యక్రమాల కోసం సుమారు రూ.2000 కోట్ల నిధులు తీసుకురావడం జరిగిందని తెలిపారు. అందులో భాగంగా అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ వ్యవస్థ ఏర్పాటుకు రూ.603 కోట్లు, తాగునీటి శాశ్వత పరిష్కారానికి రూ.220.94 కోట్లు, ఐఐఐటి కళాశాల ఏర్పాటుకు రూ.400 కోట్లు కేటాయించినట్లు వెల్లడించారు. అదేవిధంగా ప్రతి కాలనీలో మౌలిక వసతుల కల్పన, కమ్యూనిటీ హాల్లు, సీసీ రోడ్లు, కళాశాలల భవనాలు, హాస్టళ్ల అభివృద్ధి వంటి అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టినట్లు తెలిపారు. ఈ నెల 17న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేయనున్నారని, ఆ కార్యక్రమానికి ప్రజలంతా పెద్ద సంఖ్యలో తరలి వచ్చి ఘనస్వాగతం పలకాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మారెపల్లి సురేందర్ రెడ్డి, బుద్దారం సుధాకర్ రెడ్డి, డిసిసి ప్రధాన కార్యదర్శి సిరాజ్ ఖాద్రీ,నాయకులుశాంతన్న యాదవ్,వెంకట నర్సయ్య, అల్లి సాయిలు యాదవ్, రాములు యాదవ్, శ్రీనివాస్ యాదవ్, నాచ శ్రీను, ఇమ్మడి పురుషోత్తం, రమేష్ యాదవ్, తిరుమల వెంకటేష్, గంజి ఆంజనేయులు, తాటికొండ నర్సింహులు, టంకర కృష్ణయ్య యాదవ్, పెద్ద గొల్ల వెంకటేష్ యాదవ్,మల్లేష్ యాదవ్ తదితరులతో పాటు మాజీ మున్సిపల్ కౌన్సిలర్లు, బీసీ సంఘ నాయకులు, యాదవ సంఘ ప్రతినిధులు, విద్యార్థులు స్థానికులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ

## జూనియర్ డాక్టర్ ఆత్మహత్యకు కారణమైన..
## నిందితుడిని కఠినంగా శిక్షించాలి

(మొదటి పేజీ తరువాయి)

దారుణం అన్నారు. నిందితుడిని జైల్లోనే కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు.ప్రణయ్ తేజ్ ఫోటోతోపాటు వారి కుటుంబ సభ్యులను కూడా మీడియాలో పేపర్లో ప్రచురించాలనిఅలా చేయడం ద్వారా మరో నిరుపేద కుటుంబానికి అన్యాయం జరగకుండా ప్రతి బిడ్డ జాగ్రత్త పడతారన్నారు. నిందితుడుకుబెయిల్ ఇవ్వకుండా కఠినంగాశిక్షించాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం లావణ్య కుటుంబానికి అండగా ఉండాలని డిమాండ్ చేశారు. 50 లక్షల ఎక్స్‌గ్రేషియా ఉద్యోగం కల్పించాలి. బీసీ ఎస్సీ ఎస్టీ జేఏసీ చైర్మన్ విశారదన్ మహరాజ్ జూనియర్ డాక్టర్ లావణ్య మృతికి కారణమైన ప్రణయ్ తేజను కఠినంగా శిక్షించాలని అంతేకాక మృతురాలి కుటుంబానికి 50 లక్షల ఎక్స్‌గ్రేషియా , కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలని బీసీఎస్సీఎస్టీ జేఏసీ చైర్మన్ విశారదన్ మహరాజ్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ మేరకు ఆదివారం జల్లాపురం గ్రామం చేరుకొని లావణ్య కుటుంబాన్ని పరామర్శించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్‌నాయకులు జానయ్య,కొంకల భీమన్న,మస్తాన్,శీను, జయరాజు, తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించాలి

(మొదటి పేజీ తరువాయి)

ఉండాలని, కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి పథకాలను ప్రజలకు వివరించాలని సూచించారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నాయకత్వంలో దేశం అభివృద్ధి పథంలో వేగంగా ముందుకు సాగుతోందని, ఆ అభివృద్ధి ఫలాలు ప్రతి పేద, మధ్యతరగతి కుటుంబానికి చేరేలా బూత్ కార్యకర్తలు పనిచేయాలని పిలుపునిచ్చారు. బూత్ కమిటీల నిర్మాణం, ఓటర్ లిస్ట్ పరిశీలన, కొత్త ఓటర్ల నమోదు వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి సారించాలని అన్నారు.ఈ జిల్లా కార్యశాల కార్యక్రమంలో బీజేపీ జిల్లా నాయకులు, మండల అధ్యక్షులు, బూత్ ఇంచార్జీలు, కార్యకర్తలు పెద్దసంఖ్యలోపాల్గొని బూత్‌నిర్మాణ అభియాన్‌ను విజయ వంతం చేయాలని సంకల్పించారు.ఈ కార్యక్రమంలో వనపర్తి జిల్లా అధ్యక్షులు డి నారాయణ,రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అయ్యంగారి ప్రభాకర్‌రెడ్డి, సుబ్బిరెడ్డి వెంకట్రెడ్డి,మాజీ జడ్పీ చైర్మన్ లోకనాథ్‌రెడ్డి, మాజీ రాష్ట్ర సర్పంచుల సంఘం అధ్యక్షులు మెంటం పల్లి పురుషోత్తం,జిల్లా ప్రధాన కార్యదర్శిపెద్దిరాజు,కల్పన,కో కన్వీనర్‌దాసరాజుల ప్రవీణ్, మాజీ పట్టణ అధ్యక్షులు బచ్చురాములు,జిల్లా ఉపాధ్యక్షులు శివారెడ్డి,జిల్లా కోశాధికారి ,ఆఫీస్ సెక్రటరీకుమార్,జిల్లా మీడియా కన్వీనర్ గజరాజుల తిరుమలేష్, పట్టణ అధ్యక్షులు రాజశేఖర్‌గౌడ్, ఐటీ సెల్ కన్వీనర్ ఆంజనేయులు, పట్టణ ప్రధానకార్యదర్శి సుగురురాములు, అరవింద్, పాల్గొన్నారు.

## మున్సిపాలిటీ ఎన్నికల్లో పార్టీ విజయమే లక్ష్యంగా ప్రతి కార్యకర్త కృషి చేయాలి

● బీజేపీ జాతీయ ఉపాధ్యక్షురాలు, ఎంపీ డీకే అరుణ



మాట్లాడుతున్న ఎంపీ డీకే అరుణ

**నారాయణ పేట, జనవరి 11 ప్రభాతవార్త :** నారాయణపేట జిల్లా బీజేపీ అధ్యక్షులు సత్య యాదవ్ ఆధ్వర్యంలో జిల్లాలోని ఏడు మున్సిపాలిటీల ఎన్నికల సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి బీజేపీ జాతీయ ఉపాధ్యక్షురాలు,ఎంపీ డీకే అరుణ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. పట్టణాల్లో బీజేపీ బలంగా ఉందని, మున్సిపాలిటీ ఎన్నికల్లో పార్టీ విజయమే లక్ష్యంగా ప్రతి కార్యకర్త కృషి చేయాలని ఆమె పిలుపునిచ్చారు. ప్రతి మున్సిపాలిటీలో బీజేపీ జెండా ఎగరేయాలన్నారు. టిక్కెట్ ఆశావహులు ఈనెల 14వతేదీ వరకు దరఖాస్తు చేసుకునే అవకాశం ఉందని, గెలుపు అవకాశాలు, రాజకీయ సమీకరణలు బేరీజు వేసి పార్టీ టిక్కెట్లు కేటాయిస్తుందని తెలిపారు. అభ్యర్థి ఎవరైనా బీజేపీ గెలుపే లక్ష్యంగా అందరూ కలసి పనిచేయాలని సూచించారు. కేంద్ర ప్రభుత్వం మాత్రమే అభివృద్ధికి నిధులు ఇస్తోందని, మోదీ ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించగలిగితే గెలుపు ఖాయమని అన్నారు. ఎన్నికల్లో ప్రతి ఓటరును వ్యక్తిగతంగా కలసి పార్టీకి మద్దతు కోరాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో జిల్లా ముఖ్య నేతలు రతంగ్ పాండు రెడ్డి, లక్ష్మీకాంత్‌రెడ్డి, ప్రతాప్ రెడ్డి, పున్నం చంద్ లాహుటి, భాస్కర్, ఉట్కూరు, లక్ష్మీ, బలరాంరెడ్డి, రఘువీర్‌యాదవ్, సత్య రఘు పాల్, పోషల్ వినోద్‌తో పాటు అన్ని మున్సిపాలిటీల ముఖ్య నేతలు పాల్గొన్నారు.

## జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి కృషి

గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి



విలేకరులకు బ్యాగులను పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే కృష్ణ మోహన్ రెడ్డి

**గద్వాల జనవరి 11, ప్రభాతవార్త:** జోగులాంబ గద్వాల జిల్లా టి డబ్ల్యూ జెఎఫ్‌జర్నలిస్టుల నూతనంగాఎన్నికయిన సంఘాన్ని ఎమ్మెల్యే కృష్ణ మోహన్ రెడ్డి అభినందించారు. జోగుళాంబగద్వాల జిల్లా కేంద్రంలోని అనంత ఫంక్షన్ హాల్‌లో తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ మూడో మహాసభకు ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి హాజరయ్యారు. ఈ మహాసభలలో ఎమ్మెల్యే మాట్లాడుతూ జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని ఆయన అన్నారు. ప్రజాస్వామ్య పరిరక్షణ, ప్రజల సమస్యల పరిష్కారానికి పాత్రికేయులు నిజాయితీతో కృషి చేయాలని ఆయన కోరారు.జర్నలిస్టులు సమాజంలో జరుగుతున్న అవినీతి అక్రమాలను బయట పెట్టి సమాజ హితం కోసం పాటు పడాలని అన్నారు. తన పరిధిలో వున్న జర్నలిస్టుల సమస్యలను పరిష్కరిస్తానని , ఎల్లప్పుడూ సహాయ సహకారాలు అందిస్తానని హామీ ఇచ్చారు.టీడబ్ల్యూజేఎఫ్ జిల్లా కమిటీ ఎన్నితెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్(టీడబ్ల్యూజేఎఫ్) జోగులాంబ గద్వాల జిల్లా నూతన కార్యవర్గం ఎన్నికయింది. జిల్లా అధ్యక్షుడిగా బి. గిరిబాబు,ఉపాధ్యక్షులుగా శ్రీనివాసులు, సురేష్,కె.వెంకటేష్, కేబీ తిమ్మప్ప, మహబూబ్,కార్యదర్శిగా జి.నాగరాజు, సంయుక్త కార్యదర్శులుగా మోయిజ్, రవిప్రకాష్,సిరిగిరి కృష్ణ,కోశాధికారిగా బీసన్న,కార్యవర్గ సభ్యులుగా ఇబ్రహీం, ఎం.నర్సింహులు,రాఘవేందర్,నర్సింహ్మా, నరేష్,దేవేందర్ రెడ్డి,బి. వెంకటేష్, భీముడు,గిడ్డారెడ్డి, ప్రభాకర్, కిష్టన్న,రామకృష్ణ, దేవరాజు, విష్ణువర్ధన్ గౌడ్ తదితరులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. వీరితో పాటు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అక్బర్ బాష, వెంకట్రావు, జాతీయ కౌన్సిల్ సభ్యుడు ఎం.నర్సింహులు ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో జిల్లా సీనియర్ పటేల్ ప్రభాకర్ రెడ్డి, సత్యం రెడ్డి, మాజీ జడ్పీ చైర్మన్ బండారి భాస్కర్ మాజీ మార్కెట్ చైర్మన్ శ్రీధర్‌గౌడ్.మాజీ జెడ్పీటిసి ప్రభాకర్ రెడ్డి. బిజ్జారం సర్పంచ్ భర్త శ్రీనివాస్ రెడ్డి. మాజీ నాయకులు వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన జర్నలిస్టులు తదితరులు పాల్గొన్నారు.

## భూత్పూర్ వద్ద ఘోర రోడ్డు ప్రమాదం

-రెండు కార్లు పరస్పరం ఢీ : దంపతులిరువురి మృతి

**భూత్పూర్, జనవరి 11, ప్రభాతవార్త:** తిరుపతి శ్రీవెంకటేశ్వరుని దర్శించుకునేందుకు మెదక్ జిల్లా మేడ్చల్ నుంచి తిరుపతికి కారులో బయలుదేరిన దంపతులిరువురు వెంకన్నను దర్శించుకోకుండానే రెండు కార్లు ఢీకొన్న దుర్ఘటనలో అనంతలోకాలకు వెళ్లారు.భూత్పూర్ పోలీస్ ఎస్సై చంద్రశేఖర్ కథనం ప్రకారం వివరాలిలా ఉన్నాయి.మెదక్ జిల్లా మేడ్చల్‌కు చెందిన రిటైర్డ్ ఆర్మీ శేషయ్య(73),నవనీత(63)లనే వృద్ధ దంపతులు టీఎస్08కెఎ3505 నెంబరు గల కారును వెనకవైపు నుంచి హైదరా బాద్ నుంచి కర్నూల్ వైపుకు వేగంగా వెళ్తున్న కెఎ03ఎన్‌బి0007నెంబరు గల ఢీకొట్టగా కారులో ప్రయాణిస్తున్న ఇరువురు దంపతులు అక్కడికక్కడే మృతి చెందారు.కారు నడుపుతున్న డ్రైవర్ మాత్రం సురక్షితంగా ఉన్నాడు.కాగా కారును ఢీకొట్టిన వెనక నుంచి వస్తున్న కారులో ప్రయాణిస్తున్న నలుగురు ప్రయాణీకులు మాత్రం స్వల్పగాయాలతో బతికి బయటపడ్డారు.మృతులను శవ పంచనామా నిమిత్తం జిల్లా కేంద్రంలోని జిల్లా ప్రధానాసుపత్రికి తరలించి కేసు నమోదు చేసుకుని దర్యాప్తు జరుపుతున్నట్లు ఎస్సై చంద్రశేఖర్ తెలిపారు.

## గ్రామ అభివృధికి యువత ముందుకు రావాలి

మంత్రి తనయుడు జూపల్లి అరుణ్ కుమార్

**చిన్నంబావి, జనవరి 11 ప్రభాతవార్త :** మండల పరిధిలోని పెద్ద దగడ గ్రామంలో రాష్ట్ర మంత్రి జూపల్లి కృష్ణారావు స్వగ్రామం కావడంతో మంత్రి తనయుడు జూపల్లి అరుణ్ కుమార్ రావు ఆదివారం గ్రామంలో పర్యటించి పలు గ్రామ సమస్యలను, గ్రామానికి కావాల్సిన అభివృద్ధి పనులను ప్రజలను అడిగి తెలుసుకున్నారు. ముఖ్యంగా తాగునీటి సమస్య, డ్రైనేజీ సమస్యపై ప్రజలు మంత్రి తనయుని దృష్టికి తీసుకొచ్చారు.సమస్యల పరిష్కారానికి తాను అన్నివేళలా అందుబాటులో ఉంటానని, మండలంలో మోడల్ గ్రామపంచాయతీగా తీర్చిదిద్దడానికి గ్రామ అభివృద్ధికి సంబంధించిన తాగునీరు, డ్రైనేజీ, సిసి రోడ్ల నిర్మాణం, తిరుమలనాథ స్వామి టెంపుల్ ఆడిటోరియం, పాటు కాలువలలో జమ్మూ తొలగించడానికి ప్రతిపాదనలు, గ్రామ దేవతల గుడి నిర్మాణానికి



గ్రామస్తులను అడిగి సమస్యలు తెలుసుకుంటున్న దృశ్యం



గ్రామంలో కోట బురుజులు పరిశీలిస్తున్న దృశ్యం

ప్రతిపాద నలు సిద్ధం చేయాలని మంత్రి జూపల్లి ఓఎస్డి కృష్ణయ్యకు సూచించారు. గ్రామ అభివృద్ధికి యువత ముందు ఉండి నడిపించాలని, రోడ్ల విస్తరణలో, డ్రైనేజీల నిర్మాణంలో ప్రజలకు అవగాహన కల్పించాలని అన్నారు. పాత కోటను పరిశీలించి ఆడిటోరియం నిర్మాణం కోసం స్థలాన్ని పరిశీలించారు. అనంతరం తిరుమలనాథ స్వామి, శివాలయంలో ప్రత్యేక పూజలు చేయడం జరిగింది. గ్రామంలో యువత వ్యసనాలకు, దురాలవాట్లకు,దూరంగాఉండాలని, ఆరోగ్యాని పెంపొందించుకోవాలని ఆధ్యాత్మికతతో సాటి మనుషులపై సమానత్వాన్ని కలిగి ఉండాలని జూపల్లి అరుణ్ కుమార్ అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఉడుతల భాస్కర్ యాదవ్, మాజీ సర్పంచ్ పూజారి నరసింహ, మాజీ ఎంపిటిసి పుష్పవతి, మాజీ డైరెక్టర్ బొల్లు కురుమయ్య, నరసింహ,పంచాయతీ కార్యదర్శి రాజబాబు దేవాలయ కమిటీ సభ్యులు, రైతు కమిటీ సభ్యులు, గ్రామ యువత, కాంగ్రెస్ పార్టీ నాయకులు మండల అధ్యక్షులు చంద్రశేఖర్ యాదవ్, పెరుమాళ్ళ శ్రీనివాస్, పెద్ద పాండు,బి.వెంకటేష్, మేకల నరేష్, మధు గౌడ్, కురుమూర్తి, వెంకటేష్, రమేష్,రజనీబాబు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే జీఎంఆర్ సమక్షంలో కాంగ్రెస్‌లో చేరికలు

**భూత్పూర్,జనవరి 11,ప్రభాతవార్త:** దేవరకద్ర ఎమ్మెల్యే గవినోళ్ల మధుసూధన్‌రెడ్డి(జీఎంఆర్) సమక్షంలో ఆదివారం భూత్పూర్ మండలం తాటికొండ గ్రామానికి చెందిన ఉపసర్పంచి రాములుతో పాటు 10మంది గ్రామపంచాయతీ వార్డు సభ్యులు,వివిధ కులసంఘాల నాయకులు, వివిద యువజన సంఘాల నాయకులు, ఆటో యూనియన్,తాపీ మేస్త్రీల సంఘం సభ్యులతో పాటు బీఆర్ఎస్ నాయకులు,కార్యకర్తలు, గ్రామస్తులు పెద్దఎత్తున ఎమ్మెల్యే జీఎంఆర్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేశారు.వీరికి కాంగ్రెస్ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానం పలికారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే జీఎంఆర్ మాట్లాడుతూ గత పదేళ్ల రాష్ట్రంలో అధికారంలో ఉన్న బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రజలకు ఒరగబెట్టిందేమి లేదని, సీఎం రేవంత్‌రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం రెండేళ్ల కాలంలో వినూత్న పథకాలు చేపట్టి అమలు చేసిందన్నారు.కాంగ్రెస్ చేపట్టిన సంక్షేమ పథకాలకు ఆకర్శితులై ఇతర పార్టలకు చెందిన బీఆర్ఎస్, బీజేపీలకు చెందిన పలువురు నాయకులు,కార్యకర్తలు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి కాంగ్రెస్ పార్టీ లో చేరుతున్నారని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు మన్నెజీవన్‌రెడ్డితో పాటు భూత్పూర్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కేసిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి,మాజీ ఎంపిపికదిరె శేఖర్‌రెడ్డి,మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు రేకుల పాటి భూపతిరెడ్డితో పాటు సర్పంచులు కల్పనా శ్రీధర్‌రెడ్డి(తాటికొండ), మలిశెట్టి వెంకటేష్(కొత్తమొల్గర),ఆనంద్‌రెడి (పోతుల మడుగు),కప్పెట వడ్డె శ్రీనివాస్, మాజీ సర్పంచి నర్సింహ్మా,రవీందర్‌రెడ్డి,మొగిలయ్య సాగర్ తదితరులు పాల్గొన్నారు.

## వార్త దినపత్రిక నూతన క్యాలెండర్ ఆవిష్కరణ



వార్త దినపత్రిక క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న మాజీ డిసిసి అధికార ప్రతినిధి దుష్యంత్ రెడ్డి

**నవాబుపేట, జనవరి 11 ప్రభాతవార్త :** నూతన సంవత్సర 2026 వార్త క్యాలెండర్ ను మాజీ డిసిసి అధికార ప్రతినిధి. దుష్యంత్ రెడ్డి, మండల నాయకుల సమక్షంలో ఆదివారం నవాబుపేట మండల కేంద్రంలో ఆవిష్కరించారు.ఈ సందర్భంగా మాజీ డిసిసి అధికార ప్రతినిధి దుష్యంత్ రెడ్డి మండల నాయకులు మాట్లాడుతూ వార్త దినపత్రిక ప్రజా సమస్యలపై మరిన్ని వార్త కథనాలు రాసి ప్రభుత్వాలకు ప్రజలకు వారదిగా ఉండాలని తద్వారా సమాజానికి మేలు జరిగే విదంగా వార్తలను అందిస్తూముందుకు సాగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు ఏఎంసీ చైర్మన్ హర లింగం, వైస్ చైర్మన్ తులసి రామ్ నాయక్, వాసు యాదవ్, యువజన అధ్యక్షులు నీలకంఠం, నవాజ్ రెడ్డి, కాకజాల్ తాండ సర్పంచ్ సంతోష్ నాయక్,సర్పంచ్ రవీందర్ రెడ్డి, పోమాల్ సర్పంచ్ వెంకటేష్, సీనియర్ నాయకులు అంతయ్య, సుమన్, తానెం సురేష్, ప్రేమ్చంద్, నరేష్,ఖాజా మైనుద్దీన్, సురేందర్, పోమాల్ అమ్మపూర్ డిప్యూటీ సర్పంచులు ఆంజనేయులు, కోట్ల రాజేష్, ఆనంద్, అమ్రేష్, బాబు, తదితరులు పాల్గొన్నారు.

**భూత్పూర్,జనవరి 11,ప్రభాతవార్త :** జాతీయ తెలుగు దినపత్రిక 'వార్త' 2026 క్యాలెండర్లను దేవరకద్ర ఎమ్మెల్యే గవినోళ్ల మధుసూధన్‌రెడ జీఎంఆర్) ఆదివారం భూత్పూర్ మండలం పాతమొల్గరలోని తన క్యాంప్ కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో భూత్పూర్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కేసిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి,పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు మందడి నర్సింహ్మా రెడ్డిలతో పాటు కొత్తమొల్గర సర్పంచి మలిశెట్టి వెంకటేష్ ఇతర నాయకులు కెంద్యాల మశ్చేందర్,కొండన్న, మల్లేష్, తమన్నగౌడ్, నర్సింహ్మాతో పాటు వార్త జిల్లా బ్యూరో సతీష్‌రెడ్డి,మెట్రో జిల్లా బ్యూరోప్యాట వెంకటయ్య,విజయక్రాంతి జిల్లా బ్యూరో రఘు,వార్త భూత్పూర్ రిపోర్టర్ గొడుగు వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా వడ్డే ఓబన్న జయంతి



వడ్డే ఓబన్న చిత్రపటానికి పూలమాలు వేసి నివాళులర్పిస్తున్న దృశ్యం

**నారాయణ పేట, జనవరి 11 ప్రభాతవార్త :** జిల్లా కలెక్టరేట్‌లోని ప్రజావాణి హాల్‌లో వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో అధికారికంగా స్వాతంత్ర్య పోరాటంలో వడ్డె ఓబన్న ప్రదర్శించిన ధైర్య సాహసాలు అనన్య సామాన్యమైనవని వక్తలు కీర్తించారు. ఆ మహనీయుని జయంతిని అధికారికంగా నిర్వహించుకోవడం ఆనందకరమని పేర్కొన్నారు. వడ్డె ఓబన్న జయంతిని పురస్కరించుకుని ఈ సందర్భంగా వడ్డె ఓబన్న చిత్రపటానికి సంక్షేమ శాఖ అధికారి అబ్దుల్ ఖలీల్, జిల్లా వడ్డెర సంఘాల ప్రతినిధులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. వక్తలు మాట్లాడుతూ బ్రిటిష్ పాలకులను గడగడలాడించిన స్వాతంత్ర్య సమరయోధుడు వడ్డె ఓబన్న అని కొనియాడారు. రేనాడు ప్రాంతంలో జన్మించిన ఓబన్న, ఆంగ్లేయుల పాలనకు వ్యతిరేకంగా ఉయ్యాలవాడ నరసింహారెడ్డి చేపట్టిన సాయుధ పోరాటంలో సైన్యాధ్యక్షుడిగా వీరోచితంగా పోరాడినట్టు గుర్తు చేశారు. వడ్డె ఓబన్న ఆశయాల సాధన కోసం కృషి చేయడమే ఆయనకు నిజమైన నివాళి అని అన్నారు. ఈ కార్యక్రమంలో వడ్డెర సంఘం జిల్లా అధ్యక్షులు ఎర్ర మంజలి దత్తు, ప్రధాన కార్యదర్శి వేముల గంగాధర్, జిల్లా మహిళా అధ్యక్షురాలు ఎర్ర మంజలి సత్యమ్మ, జిల్లా కోశాధికారి కంసాన్‌పల్లి కృష్ణయ్య, గౌరవ అధ్యక్షులు పి.వెంకట్ రాములు, ఉపాధ్యక్షులు వెంకట రాములు, పెద్ద వెంకటయ్య, బాల్‌రాజ్, రాజమ్మ, జిల్లా ప్రచార కార్యదర్శి ఎల్లప్ప, కార్యదర్శులు నవీన్, మల్లికార్జున, తిరుపతయ్య, మానసమ్మ, సలహా సంఘం సభ్యులు లక్ష్మయ్య, బాలరామ్, ఆయా సంఘాల ప్రతినిధులు, వార్డెన్ మంజుల, సంక్షేమ శాఖ కార్యాలయ ఉద్యోగులు శివ, నరేష్, అజయ్, మురళి తదితరులు పాల్గొన్నారు.

**ఆత్మకూర్‌లో:** మున్సిపల్ కేంద్రమైన ఆత్మకూరు పట్టణంలో ఆదివారం రోజు సామాజిక తత్వవేత్త వడ్డే ఓపన్న జయంతి వేడుకలను వడ్డెర సంఘం ఆధ్వర్యంలో ఘనంగా జరుపుకున్నారు. పట్టణంలోని గాంధీ చౌరస్తాలో ఏర్పాటుచేసిన వడ్డే ఓపన్న జయంతి కార్యక్రమంలో త్రిపటానికి పూలమాలలు వేసి పలువురు ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆత్మకూరు మార్కెట్ కమిటీ చైర్మన్ అహ్మతుల్లా ఆత్మకూరు మాజీ మున్సిపల్ చైర్పర్సన్ గాయత్రి రవికుమార్‌యాదవ్ తదితరులు పాల్గొని వడ్డేఓబన్న ఆశయాలను కొనసాగించేందుకు వడ్డెర సంఘంనాయకులు చేస్తున్న కృషిని విశేషంగా కొనియాడారు.ఈ కార్యక్రమంలో పక్ష పార్టీలకు చెందిన నాయకులు వడ్డెర సంఘం నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఎస్‌పిఎల్ ప్రీమియర్ లీగ్15వ మ్యాచ్ ప్రారంభించిన మాజీ జెడ్పీటిసి



క్రీడాకారులతో మాజీ జడ్పీటిసి

**శ్రీరంగాపూర్, జనవరి11 ప్రభాతవార్త:** శ్రీరంగాపూర్ మండల కేంద్రంలో ఎస్‌పిఎల్ ప్రీమియర్ లీగ్ 15వ మ్యాచ్‌ను శ్రీరంగాపూర్ మండల మాజీ జెడ్పీటిసి రాజేంద్ర ప్రసాద్ యాదవ్ టాస్ వేసి క్రికెట్ ప్రారంభించి క్రికెట్ ప్లేయర్స్ కు ఆల్ ది బెస్ట్ చెప్పి క్రికెట్ ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా రాజేంద్రప్రసాద్ యాదవ్ మాట్లాడుతూ సంక్రాంతి పండుగ సందర్భంగా యువకులు క్రికెట్ టోర్నమెంటును నిర్వహించడం ఎంతో సంతోషంగా ఉందని ప్రతి సంవత్సరం క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించడానికి ఎల్లప్పుడూ తన వంతు సహాయ సహకారాలను అందిస్తానని చెప్పడం జరిగింది. క్రీడలు యువకులకు మానసిక శారీరక ఉల్లాసాన్ని అందించడమే కాక స్నేహపూర్వక బంధాలను ఏర్పరుస్తాయని, తెలియజేస్తూ అందరికీ ఆల్ ది బెస్ట్ చెప్పడం జరిగింది. కార్యక్రమంలో గ్రామ యువకులు తదితరులు పాల్గొనడం జరిగింది.

## రాష్టాలకు రూ.50 కోట్ల భారన్ని మోపుతున్నది

**అలంపూర్ జనవరి 11, ప్రభాతవార్త :** ఛత్తీస్‌ఘడ్ రాష్ట్రంలోని బలోద్ జిల్లాలో జరిగిన జిల్లా స్థాయి సమావేశంలో పాల్గొన్న సంపత్ కుమార్ మీడియాతో మాట్లాడుతూ, ఇటీవల బిజెపి ఎమ్ఎన్‌ఆర్‌ఈజిఏ నీ అభివృద్ధి చెందిన భారతదేశం వైపుఒక పెద్దఅడుగు అని అభివర్ణిం చగా, దీనిని గ్రామీణ భారతదేశ ఆత్మపై దాడి అని అన్నారు.కేంద్రం ఇప్పుడు రాష్ట్రాలపై దాదాపు రూ.50,000 కోట్ల అదనపు భారాన్ని మోపాలని కోరుకుంటోందని, 60:40 కొత్త ఆర్థిక వాటా రాష్ట్ర ప్రభు త్వాలపై ఒత్తిడిని పెంచుతుందని కూడా ఆయన ఆరోపించారు.బడ్జెట్ భారం రాష్ట్రాలపై పడటంతో,ఎమ్ఎన్ ఆర్‌ఈజిఏ పథకం ముగింపు దశకు చేరుకుంటుందని ఆయన అన్నారు.100 నుంచి 125 రోజుల ఉపాధి హామీ ప్రకటననుఆయన బూటకమని, ఛత్తీస్‌గఢ్‌లో బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత 70 శాతం గ్రామాల్లో అప్రకటి తంగా పని ఇవ్వడం లేదని అన్నారు. డాక్టర్ సంపత్ కుమార్ గత 11 సంవత్సరాల క్రితం ఎమ్ఎన్‌ఆర్‌జిఈఎస్ సగటున 38 రోజులు మాత్రమే పని కల్పించబడ్డాయి, అంటే కేంద్ర ప్రభుత్వం ఏ సంవత్స రంలోనూ 100 రోజుల ఉపాధిని కల్పించడంలో విఫలమైంది. అన్నారు. ఖిసంస్కరణఖి పేరుతో, లోక్‌సభలో మరో బిల్లును ఆమోదించడం ద్వారా ప్రపంచంలోనే అతిపెద్ద ఉపాధి హామీ పథకాన్ని క్రమంగా తొల గించే ప్రయత్నం జరుగుతోందని ఆయన ఆరోపించారు.గాంధీజీ గ్రామ స్వరాజ్, పని గౌరవం మరియు వికేంద్రీకృత అభివృద్ధికి ఎమ్ఎన్‌ఆర్‌జిఈఎస్ ఒక సజీవ ఉదాహరణఅని కాంగ్రెస్ కోఇన్‌చార్జ్ అన్నారు, రెండు దశాబ్దాలుగాగ్రామీణ కుటుంబాలకు ఎమ్ఎన్‌ఆర్‌ఈజిఏస్ జీవనాధారంగా ఉందని,కోవిడ్19 వంటి సంక్షోభంలో ఇది ఆర్థిక భద్రతా కవచంగా నిరూపించబడిందనికొత్త వ్యవస్థ ప్రతి సంవత్సరం నిర్ణీత కాలానికి బలవంతంగా ఉపాధిని మూసివేయడానికి అనుమతిస్తుంది, ఇది పేదలు ఎప్పుడు పని చేస్తారో మరియు వారు ఎప్పుడు ఆకలితో ఉంటారో నిర్ణయిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే భయారామ్ సిన్హా, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు చంద్రేష్ హిర్వానీ, కృష్ణ దుబే, రాంజీ భాయ్ పటేల్, మిథ్లేష్ నురేటి, అంచల్ ప్రకాష్, బంటీ శర్మ, కమలేష్ శ్రీవాస్తవ మరియు ఇతర కాంగ్రెస్ నాయకులు విలేకరుల సమావేశంలో పాల్గొన్నారు.

## విద్యుత్ షాక్‌తో ఆవుదూడ మృతి

**లింగాల, జనవరి11 ప్రభాతవార్త:** మండలంలోని కొత్తకుంటపల్లి గ్రామంలో విద్యుత్ షాక్‌తో ఆవుదూడ మృతి చెందిన సంఘటన ఆదివారం చోటుచేసుకుంది. గ్రామస్తులు, యాజమాని తెలిపిన వివరాల ప్రకారం కొత్తకుంటపల్లి గ్రామానికి చెందిన యాట శాంతయ్యకు సంబంధించిన ఆవుదూడ దినసరి మాదిరిగానే మేత తీసుకెళ్లి తిరిగి సాయంత్రం ఇంటికి వస్తున్న క్రమంలో గ్రామంలో పెద్దలైన్ ఉండడం వల్ల ఆవుదూడ స్థంబానికి తగిలి విద్యుత్ షాక్ తగిలి మృతి చెందినట్లు తెలిపారు. ప్రభుత్వ పరంగా ఆదుకోవాలని గ్రామస్తులు కోరారు. ఆవుదూడ దాదాపుగా రూ. 15 వేలు ఉంటుందని తెలిపారు.